శ్రీ సరస్వతి శిశు మందిర్ సిల్వర్ జూబ్లీ ఉత్సవాల్లో పాల్గొన్న పట్నం మాణిక్యం

నవతెలంగాణ-సంగారెడ్డి



సంగారెడ్డి మండలం కులబ్‌గూర్ గ్రామ శివారులో గల శ్రీ సరస్వతి శిశు మందిర్ హై స్కూల్ గోల్డెన్ జూబ్లీ ఉత్సవాలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ ఉత్సవాలకు ముఖ్య అతిథులుగా పట్నం మాణిక్యం, డీసీసీబీ వైస్ చైర్మన్ మరియు బీజేపీ సంగారెడ్డి నియోజకవర్గ ఇన్చార్జ్ రాజేశ్వర్ దేశ్ పాండే పాల్గొన్నారు. అనంతరం పట్నం మాణిక్యం మాట్లాడుతూ.. శ్రీ సరస్వతి శిశు మందిర్ పాఠశాలలో చదువుకున్న పూర్వ విద్యార్థులు ఎంతో మంది ఐఏఎస్, ఐపీఎస్‌లుగా ఎదిగారన్నారు. ఈ పాఠశాలకు పట్నం మాణిక్యం ఫౌండేషన్ తరపున తనవంతు సహాయం ఎల్లవేళలా అందిస్తానని హామీ ఇచ్చారు. విద్యార్థులు ఆసనాలతో, నృత్యాలతో, పాటలతో అలరించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు నరసింహ గౌడ్, ఉపాధ్యాయులు శివరాములు, కృష్ణయ్య, ఆంజనేయులు, రాజయ్య పి సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

1

నవతెలంగాణ



మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

ఆదివారం 12 మార్చి 2023

ఐద్వా అధ్యక్ష, కార్యదర్శులుగా పూలమ్మ, శ్వేత

నవతెలంగాణ-జహీరాబాద్





అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం(ఐద్వా) జహీరాబాద్ నియోజకవర్గ అధ్యక్ష కార్యదర్శులుగా పూలమ్మ, శ్వేతలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్టు అ సఘం జిల్లా నాయకురాలు శాహేదా బేగం తెలిపారు. శనివారం స్థానిక కార్యలయంలో జరిగిన ఈ ఎన్నికల్లో.. అధ్యక్షురాలుగా పూలమ్మ, ఉపాధ్యక్షురాలుగా బి.లలిత, శాహేదా బేగం, అనురాధ, ప్రధాన కార్యదర్శిగా శ్వేత, సహయ కార్యదర్శిగా ఎస్. మీనాకుమారి, ఎస్టార్ రాణి, లలితా రెడ్డి, పూజ కమిటి సభ్యులుగా చంద్రకళ, సరోజా, భారతి, యశోదమ్మ, రాణీ, మాధవి, సావిత్రిలను ఎన్నుకున్నట్టు చెప్పారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్ష, కార్యదర్శులు మాట్లాడుతూ.. నేడు మహిళలపై రోజురోజుకూ దాడులు పెరిగి పోతున్నాయని.. వాటిని నివారించడానికి ఐక్య ఉద్యమాలే శరణ్యమన్నారు. సమాజంలో మహిళలకు పాలక వర్గాల నుంచి లభించాల్సినంత ప్రాధాన్యత లభించకపోవడంతోనే దాడులు, వేదింపులు రోజు రోజుకు పెరుగుతున్నాయన్నారు.

20వ వార్డులో రేపటి నుంచి కంటివెలుగు



నవతెలంగాణ-సదాశివపేట

పట్టణ పరిధిలోని 20వ వార్డు సాగర్‌నగర్ కాళికా మందిరంలో రేపటి నుంచి 17తేదీ వరకు ఐదు రోజులపాటు నిర్వహించే కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కౌన్సిలర్ ఆకుల శివకుమార్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ పేదల సంక్షేమం కోసం అహర్నిషలు కృషి చేస్తున్నారన్నారు. గతంలో ఏ ప్రభుత్వాలు చేపట్టని ఎన్నో సంక్షేమ పథకాలను రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిందన్నారు. అందులో భాగంగా తీసుకువచ్చిన కంటి వెలుగు కార్యక్రమాన్ని. 18 ఏండ్లు నిండిన ప్రతీ ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు.

నేడు ఎన్ఎంఆర్ యువసేన కార్యాలయ ప్రారంభోత్సవం

నవతెలంగాణ-ఏడీఏబొల్లారం



బొల్లారం మున్సిపాలిటీ పరిధిలో ఎన్ఎంఆర్ యువసేన కార్యాలయాన్ని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, ఎన్ఎంఆర్ యువసేన వ్యవస్థాపక అధ్యక్షుడు, చిట్కుల్ సర్పంచ్ నీలం మధు ముఖ్య అతిథిగా హాజరై నేడు(ఆదివారం) ప్రారం భిస్తారని ఎన్ఎంఆర్ యువసేన ప్రతినిధి గంతి శంకర నారాయణ తెలిపారు. ఎన్ఎంఆర్ యువసేన సభ్యులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

నీలం మధు కోసం పాదయాత్ర



నవతెలంగాణ-జిన్నారం

బీఆర్ఎస్ రాష్ట్రనేత, ఎన్ఎమ్ఆర్ యువసేన వ్యవస్థాపకులు నీలం మధు ముదిరాజ్ జన్మదిన ఉత్సవాలను పురస్కరించుకొని.. రాబోయే రోజుల్లో ఆయన ఎమ్మెల్యే కావాలని కోరుతూ.. గడ్డపోతారం చెట్ల పోతారం పోచమ్మ ఆలయం నుంచి చర్యస్‌పల్లి పలుకు నల్ల పోచమ్మ తల్లి ఆలయం వరకు నేడు పాదయాత్ర చేపట్టనున్నట్టు ఎంఎంఆర్ యువసేన ప్రతినిధి నారబోయిన శ్రీనివాస్ తెలిపారు. నేటి ఉదయం 7.30 గంటలకు గడ్డ పోతారం ఎన్ఎమ్ఆర్ యువసేన సభ్యుల ఆధ్వర్యంలో కొనసాగుతున్న పాదయాత్రకు జిన్నారం, గుమ్మడిదల, మండలాలకు చెందిన నీలం మధు అభిమానులు, ఎన్ఎంఆర్ యువసేన సభ్యులు, యువజన సంఘాల నాయకుల పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.



ప్రతి ఒక్కరూ భద్రతపై అవగాహన కలిగి ఉండాలి

నవతెలంగాణ-ఐడిఏబొల్లారం

ప్రతి ఒక్కరూ భద్రతపై అవగాహన కలిగి ఉండాలని డిప్యూటీ చీఫ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ ఎం.ప్రవీణ్ కుమార్ అన్నారు. శనివారం బొల్లారంలోని రాంపెక్స్ ల్యాబ్ పరిశ్రమలో 52వ భద్రతా దినోత్సవ ముగింపు వేడుకలకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. రాంపెక్స్ పరిశ్రమలో భద్రతా ఏర్పాట్లు చాలా బాగున్నాయన్నారు. హెచ్ఆర్‌హెడ్‌పి కె.శర్మ, ఈహెచ్ఎస్‌హెడ్ పి.వి. వీరభద్రరావు,ఆర్ అండ్‌డిజిఎంబి పట్టాభి రామం, కార్మికులు పాల్గొన్నారు.

ఆటో, బైక్ ఢీ.. ఒకరు మృతి

నవతెలంగాణ-హత్నూర



ఆటో, బైక్ ఢీ కొన్న ఘటనలో ఒకరు మృతి చెందిన ఘటన హత్నూర పోలీస్ స్టేషన్ పరిధిలో శుక్రవారం రాత్రి జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కొన్యాల గ్రామానికి చెందిన పండుగ నర్సింలు (46) బొర్పట్ల గ్రామ శివారులో గల అరబిందో పరిశ్రమలో పని చేస్తున్నాడు. అయితే రోజులాగానే శుక్రవారం గ్రామస్తులతో ఆటోలో పనికి వెళ్తుండగా.. సంగారెడ్డి-నర్సాపూర్ ప్రధాన రహదారిపై అతి వేగంగా ఎదురుగా వచ్చిన బైక్ ఆటోని బలంగా కొట్టింది. దీంతో ఆటో పల్టికొట్టగా అందులో ఉన్న నర్సింలుకు బలమైన గాయాలై అక్కడికక్కడే మృతిచెందాడు. ఆయనతో పాటు మరి కొందరికి తీవ్ర గాయాలయ్యాయి. మృతుడికి భార్య, ఇద్దరు కూతురులు ఉన్నారు. నర్సింలు మృతదేహాన్ని నర్సాపూర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించామని పోలీసులు తెలిపారు. మృతుని భార్య పండుగ పెంటమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ లక్ష్మారెడ్డి చెప్పారు.



మద్యం తాగి వాహనాలు నడపొద్దు

నవతెలంగాణ-ఝరాసంగం

మద్యం తాగి వాహనాలు నడిపితే సహించేది లేదని స్థానిక ఎస్ఐ రాజేందర్రెడ్డి హెచ్చరించారు. శనివారం సాయంత్రం మండలంలోని క్రిష్టాపూర్ కమాన్ వద్ద వాహనదారులకు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ.. మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల రోడ్డు ప్రమాదాలు అధికమవుతున్నాయన్నారు. వీటిని నియంత్రించాలనే డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు నిర్వహిస్తున్నామన్నారు. ఈ టెస్టుల్లో ఐదు మందిపై కేసులు కూడా నమోదు చేశామన్నారు. వాహనదారులు అన్ని పత్రాలను కలిగి ఉండాలని.. లేనియెడల కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

పేద యువతి వివాహానికి ఆర్థిక సహాయం



నవతెలంగాణ-మద్దూరు

దూల్మిట్ట మండలంలోని హనుమతండ గ్రామానికి చెందిన జాటోత్ శ్రీనివాస రెండవ కుమార్తె వివాహానికి ఎంపీపీ బద్దిపడగ కృష్ణారెడ్డి రూ.పది వేల ఆర్థిక సాయం చేశారు. నూతన దంపతులను ఆశీర్వదించారు. కార్యక్రమంలో సర్పంచ్ జాటోతు రేణుక కాల్ రామ్, బిఆర్ఎస్ యూత్ మండల అధ్యక్షుడు బడుగు సాయిలు,పోతుగంటి,రవీందర్, జటోత్ నర్సింహ, మంద రాజు,దుడ్డేల విజయ్, కునబోయిన లింగం, ఎర్ర సాయికుమార్, ముస్తఫా తదితరులు పాల్గొన్నారు.

దేశాన్ని కాపాడుదాం.. ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించుకుందాం

- మతోన్మాద విధానాలు దేశానికి ప్రమాదకరం
- బీజేపీ పాలనలో దళితులు, మైనార్టీలు, మహిళలపై దాడులు
- సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు జె.వెంకటేష్
- సంగారెడ్డి జిల్లా రాజకీయ శిక్షణ తరగతులు ప్రారంభం



నవతెలంగాణ-సంగారెడ్డి

కేంద్ర ప్రభుత్వ బీజేపీ అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలపై విస్తృతమైన పోరాటాలు నిర్వహించాలని.. దేశాన్ని కాపాడుకునేందుకు, ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించుకునేందుకు ప్రతీ ఒక్కరూ నడుం బిగించాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు జే.వెంకటేష్ పిలుపునిచ్చారు. మతోన్మాద విధానాలు దేశ అభివృద్ధికి ఆటంకంగా మారుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. రెండ్రోజుల పాటు సంగారెడ్డిలో జరిగే పార్టీ జిల్లా స్థాయి రాజకీయ శిక్షణా తరగతులను శనివారం ఆయన ప్రారంభిస్తూ మాట్లాడారు. మోడీ ప్రభుత్వ హయాంలో దళితులు, మైనార్టీలు, మహిళలపై పెద్ద ఎత్తున దాడులు జరుగుతున్నాయని విమర్శించారు. బీజేపీ ఫెడరల్ వ్యవస్థను ధ్వంసం చేస్తున్నదని విమర్శించారు. రాష్ట్రాల హక్కులను కేంద్రం కాలరాస్తున్నదని ఆరోపించారు. న్యాయవ్యవస్థ స్వయం ప్రతిపత్తిని ధ్వంసం చేయాలని బీజేపీ ప్రభుత్వం చూస్తున్నదన్నారు. బీజేపీ మతోన్మాద వైషమ్యాలను పెంచిపోషిస్తున్నదన్నారు. వ్యక్తి స్వేచ్ఛకు భంగం కలిగించేలా బీజేపీ, సంఘపరివార్ శక్తులు ప్రయ త్నిస్తున్నాయన్నారు. బీజేపీ అధికారంలో ఉంటూనే ప్రజాస్వామ్యం, లౌకికత్వం, సామాజికన్యాయం, ఫెడరలిజంపై దాడి చేస్తున్నదని విమర్శించారు. అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ఈ దేశానికి పనికిరా దంటూ, మనుధర్మం అమలు చేయాలని భావిస్తున్నదన్నారు. లౌకిక త్వం, ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించుకునేందుకు ప్రజలు ఉద్యమించాలన్నారు.

మార్చి 25న సంగారెడ్డికి జన చైతన్య యాత్ర..

సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో మూడు కేంద్రాలుగా జరుగుతున్న జన చైతన్య యాత్ర నిజమాబాద్‌లో మార్చి 24న ప్రారంభమై మార్చి 25న నర్సాపూర్ మీదుగా సంగారెడ్డి జిల్లాలోకి ప్రవేశించనుందని పార్టీ జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు తెలిపారు. అదే రోజు సాయంత్రం 5 గంటలకు సంగారెడ్డి పాత బస్టాండ్ వద్ద బహిరంగ సభ నిర్వహిస్తున్నామన్నారు. ఈ యాత్ర, బహిరంగ సభను జయప్రదం చేయాలని కోరారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న అప్రజాస్వామిక విధానాలు, మతోన్మాదాన్ని రెచ్చగొట్టే పద్ధతిని ఎండగట్టడమే ఈ యాత్ర లక్ష్యమన్నారు. జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాజయ్య, రాంచందర్, సాయిలు, నర్సింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పేద కుటుంబానికి ఎంపీపీ సాయం



నవతెలంగాణ-జిన్నారం

మండల పరిధిలోని నల్తూరు గ్రామానికి చెందిన ఎల్లంగారి వెంకటేష్ గుడిసె ఇటీవలే విద్యుద్ఘాతంతో దగ్ధమైంది. ఈ విషయం తెలుసుకున్న ఎంపీపీ రవీందర్ గౌడ్ గ్రామానికి వెళ్లి బాధితుడిని పరామర్శించి రూ.5వేల ఆర్థిక సాయం అందించారు. అలాగే వారు ఇల్లు కట్టుకోవడానికి తనవంతు సహాయం చేస్తానని భరోసా ఇచ్చారు. ఆయన వెంట ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు డి చంద్రయ్య, కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు నాయికోటి లక్ష్మణ్, గ్రామాధ్యక్షులు కే రాజు, యస్ రమేష్ ముదిరాజ్, కె ఎస్ జి యువసేన అధ్యక్షుడు సురేష్, వడ్ల నాగభూషణం ,కర్ణాకర్ జానకంపేట రాజు, కావేరి అనిల్, కర్రె శ్రీకాంత్, కవేలి శివ, పి దశరథ, పి శేఖర్, ఎల్లంగారి మహేష్ పాల్గొన్నారు.

ఏప్రిల్ 5న చలో ఢిల్లీని జయప్రదం చేయండి



నవతెలంగాణ-కంది

- రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు జయరాజు

రైతుసంఘం, వ్యవసాయ కార్మిక సంఘం, సీఐటీయూ ఆధ్వర్యంలో ఏప్రిల్ 5న నిర్వహించ తలపెట్టిన ఛలో ఢిల్లీ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని రైతుసంఘం జిల్లా ఉపాధ్యక్షులు గొల్లపల్లి జయరాజు పిలుపునిచ్చారు. ఈ మేంకు శనివారం మండలంలోని ఎర్దనూర్ గ్రామంలో కరపత్రం పంచుతూ ప్రచారం చేశారు. అనంతరం గ్రామంలో రైతులు, యువకులు, వ్యవసాయ కూలీలతో ఆయన మాట్లాడారు. పెరిగిన నిత్యావసర వస్తువుల ధరలను, పెంచిన గ్యాస్ పెట్రోల్ డీజిల్ ధరలను తగ్గించాలని డిమాండ్ చేశారు. రైతాంగం పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలన్నారు. రైతులకు రుణమాఫీ చేయాలని కోరారు. వ్యవసాయ మార్కెట్లో దళారీ వ్యవస్థను రద్దు చేయాలని, డాక్టర్ స్వామినాథన్ సిఫారసులను అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్మికులకు కనీస వేతనాలు చెల్లించాలని కోరారు. ఉపాధి కూలీలకు ఏడాదికి 200 రోజుల పని కల్పించాలి,కూలి రూ.600 ఇవ్వాలని, యువతకు ఉపాధి కల్పించాలని, విద్యా వైద్యం ఉచితంగా అందించాలని, కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని తదితర డిమాండ్ల సాధన కోసం ఏప్రిల్ 5న చలో ఢిల్లీ కార్యక్రమం చేపట్టినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో లక్షలాదిమంది కార్మికులు, కర్షకులు, రైతాంగం పాల్గొని జయప్రదం చేయాలన్నారు. రైతు సంఘం జిల్లా నాయకులు యన్.శ్రీనివాస్, నాయకులు శేఖర్, మొగలయ్య, నర్సింలు, గణేశ్, విష్ణు, వెంకటేష్ రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా మాణిక్‌రెడ్డిని గెలిపించాలి

నవతెలంగాణ-సంగారెడ్డి



హైదరాబాద్, రంగారెడ్డి, మహబూబ్‌నగర్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా పాపన్నగారి మాణిక్‌రెడ్డిని గెలిపించాలని టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి వై.జ్ఞాన మంజరి పిలుపునిచ్చారు. ఎన్నికల ప్రచారం చివరి రోజు అయిన శనివారం సంగారెడ్డి, కంది, పటాన్చెరు మండలాల్లోని అన్ని తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ స్కూల్స్, మహాత్మ జ్యోతిబాపూలే రెసిడెన్షియల్ స్కూల్స్ మరియు తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్స్‌లో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. విద్యారంగ, ఉపాధ్యాయరంగ సమస్యల పరిష్కారం కోసం ప్రశ్నించే గొంతుక అయిన పాపన్నగారి మాణిక్ రెడ్డిని గెలిపించుకోవాలన్నారు. ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయులకు ప్రతినెలా మొదటి తేదీననే జీతాలు అందజేయాలని.. సీపీఎస్ విధానాన్ని రద్దుచేసి అందరికీ పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని, నిలిచిపోయిన పదోన్నతులు, బదిలీల ప్రక్రియను రీ షెడ్యూల్ చేసి వెంటనే ప్రారంభించాలన్నారు. పండిత్, పీఈటి పోస్టులను అప్గ్రేడ్ చేసి పదోన్నతులు ఇవ్వాలన్నారు. తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ స్కూల్స్ మరియు మహాత్మ జ్యోతిబాపూలే రెసిడెన్షియల్ స్కూల్స్‌లో పనిచేస్తున్న ఉద్యోగ, ఉపాధ్యాయులకు హెల్త్ కార్డ్స్ అందజేయాలన్నారు. పిఆర్సి అనుబంధ జీవోలు ఇవ్వాలని, ప్రభుత్వ జూనియర్ మరియు డిగ్రీ కళాశాలలో మౌలిక సౌకర్యాలు కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. టీఎస్ యూటీఎఫ్ జిల్లా కోశాధికారి పి. శ్రీనివాసరావు జిల్లా కార్యదర్శిలు కృష్ణం రాజు, సింహాచలం,భీమేరావు తదితరులు పాల్గొన్నారు.

మహిళల హక్కుల సాధనకు ఐక్య ఉద్యమాలు

- సీఐటీయూ జిల్లా మాజీ అధ్యక్షులు మాణిక్

నవతెలంగాణ-నారాయణఖేడ్



అంతర్జాతీయ మహిళా దినోత్సవం స్ఫూర్తితో మహిళల హక్కుల సాధన కోసం ఐక్యంగా ఉద్యమించాలని సీఐటీయూ జిల్లా మాజీ అధ్యక్షులు అతిమేల మాణిక్ అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం వారోత్సవాల సందర్భంగా సీఐటీయూ ఆధ్వర్యంలో నారాయణఖేడ్‌లోని షట్కార్ ఫంక్షన్ హాల్‌లో మహిళా సదస్సు యూనియన్ ప్రాజెక్ట్ అధ్యక్షురాలు నాగేశ్వరి అధ్యక్షతన శనివారం నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాణిక్ హాజరై మాట్లాడారు. మహిళల పట్ల నేటికీ వివక్ష కొనసాగుతున్నదన్నారు. స్త్రీ, పురుషుల సమానత్వం కోసం ప్రతీ ఒక్కరూ ఐక్యంగా పోరాడాలన్నారు. సరళీకృత ఆర్థిక విధానాలతో మహిళలు తీవ్రంగా శ్రమ దోపిడికి గురవుతున్నారన్నారు. మహిళా కార్మికులకు పురుషుల కంటే తక్కువ వేతనాలు ఇస్తూ దోపిడీకి గురి చేస్తున్నారన్నారు. వరకట్నం, గృహహింస, దాడులు, లైంగికదాడులు రోజురోజుకు పెరుగుతున్నాయన్నారు. చట్టాలు ఎన్ని ఉన్నాఅవి సరిగా నోచుకోవడం లేదన్నారు. అంగన్వాడి ఉద్యోగులకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. కేంద్రంలో మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి తొమ్మిదేండ్లు అం యినా మహిళా రిజర్వేషన్ బిల్లు తేలేదు అన్నారు. ఎన్నిక ల్లో హామీ ఇచ్చి మాట తప్పిందని, మహిళలకు చేసింది ఏమీ లేదన్నారు. బీజేపీ మతోన్మాదం విధానాలతో హింసను ప్రేరేపిస్తున్నదన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం స్ఫూర్తితో హక్కుల సాధన కోసం ఐక్యంగా ఉద్యమంచాలని అన్నారు. సీఐటీయూ జిల్లా నాయకులు చిరంజీవి, కెవిపిఎ స్ జిల్లా ఉపాధ్యక్షులు కొటారి నర్సింలు, యూటీఎఫ్ జిల్లా అధ్యక్షులు అశోక్, మహిళ సంఘం నాయకురాలు ప్రశాంతి, తెలంగాణ అంగన్వాడి టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు)ప్రాజెక్టు కార్యదర్శి వీనకుమారి, నాయకులు అనురాధ, సుశీల, శాంతమ్మ యాదమ్మ తదితరులు పాల్గొన్నారు.

సమయపాలన పాటించని పశువైద్య ఉద్యోగులు



నవతెలంగాణ-కొండాపూర్

మండల కేంద్రంలోని ప్రాథమిక పశు వైద్య కేంద్రం ఉద్యోగులు సమయ పాలన పాటించడం లేదని.. పశువులను తొలుకొచ్చి గంటల కొద్ది వేచి ఉండాల్సిన దుస్థితి నెలకొన్నదని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పశు వైద్యులు ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 12 గంటల వరకు మాత్రమే అందుబాటులో ఉంటున్నారని ఆరోపిస్తున్నారు. ఏదో తూతూ మంత్రంగా ఆసుపత్రిని ఓపెన్ చేసి.. మధ్యాహ్నం లోపే వెళ్లిపోతున్నారని మండిపడుతున్నారు. జీవాలకు ఎలాంటి వ్యాధులు రాకుండా ఎప్పటికప్పుడు సలహాలు, సూచనలు ఇవ్వాల్సిన వైద్యులే.. ఇలా పట్టింపులేకుండా ఇష్టానుసారం విధులు నిర్వహించడం ఏంటని పలువురు ప్రశ్నిస్తున్నారు. కనీసం వెటర్నరీ అసిస్టెంట్ను అందుబాటులో ఉంచి పశువులకు వైద్య సేవ అందేలా చేయాల్సింది పోయి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ పశువులకు పశుపోషకులను మరియు పశువులను ఇబ్బందులు గురిచేస్తున్నారన్నారు. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి.. విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయం

నవతెలంగాణ-జిన్నారం



రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని టీపీసీసీ కార్యవర్గ సభ్యులు కొత్తపల్లి శ్రీనివాస్ రెడ్డి, జిన్నారం మండల పరిషత్ అధ్యక్షులు దమ్మగౌని రవీందర్ గౌడ్‌లు ధీమా వ్యక్తం చేశారు. గడపగడపకు కాంగ్రెస్ నినాదంలో భాగంగా జిన్నారం మండల పరిధిలోని కొడకంచిలో శనివారం నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమానికి వారు హాజరయ్యారు. ఈ సందర్భంగా జిన్నారం మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వడ్డే కృష్ణ ఆధ్వర్యంలో టీపీసీసీ కార్యవర్గ సభ్యులు కొత్తపల్లి శ్రీనివాస్ రెడ్డి,జి న్నారం ఎంపీపీ రవీందర్ గౌడ్, ఉపాధ్యక్షులు గంగు రమేష్, సోలక్ పల్లి సర్పంచ్ దాసరి శ్రీకాంత్ రెడ్డిల సమక్షంలో కొడకంచి గ్రామ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కాంగ్రెస్ కొడకంచి గ్రామ అధ్యక్షులుగా మద్దికుంట నాగరాజు, యువజన కాంగ్రెస్ అధ్యక్షులుగా కిష్టం గారి హరి శంకర్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ సభ్యులు కొత్తపల్లి శ్రీనివాస్ రెడ్డి, ఎంపీపీ రవీందర్ గౌడ్,వైస్ ఎంపీపీ గంగు రమేష్,సోలక్ పల్లి సర్పంచ్ శ్రీకాంత్ రెడ్డి, మండల పార్టీ జనరల్ సెక్రెటరీ సత్యనారాయణ, కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు, నాయకులు పాల్గొన్నారు.

మత్స్యకారులు ఆర్థికంగా అభివృద్ధి చెందాలి

శాసనమండలి డిప్యూటీ స్పీకర్ బండ ప్రకాష్

నవతెలంగాణ-మర్కుక్



తెలంగాణ రాష్ట్రం సిద్ధించిన తర్వాతనే తెలంగాణ ప్రాంతంలోని గ్రామీణ ప్రాంతాలు తెల్లబడ్డాయని సీఎం కేసీఆర్ మేధాశక్తితో కాలేశ్వరం ప్రాజెక్టు ద్వారా రంగనాయక సాగర్ మల్లన్న సాగర్ కొండపోచమ్మ రిజర్వాయర్లతో పల్లెలు పచ్చగా కనబడుతున్నాయని శాసనమండలి డిప్యూటీ స్పీకర్ బండ ప్రకాష్ ముదిరాజ్ అన్నారు. శనివారం మర్కుక్ మండల కేంద్రంలో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన పెద్దమ్మ పెద్దిరాజుల కళ్యాణంలో పాల్గొని అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. గతంలో ఆంధ్ర ప్రాంతంలో అక్కడ పర్యటించినప్పుడు కృష్ణా జిల్లా ఒంగోలు గుడివాడ ప్రాంతాల్లో ఉన్న కాలువలను చూసి తెలంగాణలో 50 ఏళ్ల పడుతుందేమో అనుకున్న కానీ మన ముఖ్యమంత్రి కేసీఆర్ అకుంఠిత దీక్షతో అసాధ్యం అనుకున్న పనిని సుసాధ్యం మూడేళ్లలో కాలేశ్వరం ప్రాజెక్టు పూర్తి చేసిన ఘనత కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పాండు గౌడ్, జెడ్పిటిసి మంగమ్మ రామచంద్రం, వైస్ ఎంపీపీ మంద బాల్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కరుణాకర్ రెడ్డి, నాగరాజు, దేవస్థానం మాజీ చైర్మన్ యాదగిరి, బిఆర్ఎస్ అధ్యక్షులు మేకల కనకయ్య, స్థానిక సర్పంచి భాస్కర్, ఆత్మ కమిటీ డైరెక్టర్ సంతోష్ రెడ్డి ఒంటిమామిడి మార్కెట్ కమిటీ డైరెక్టర్ ప్రవీణ్, శ్రీనివాస్ రెడ్డి, సాయిని మహేష్, రాజు, మల్లేశం, స్వామి, నాగరాజు, ఆయా గ్రామాల సర్పంచులు టిఆర్ఎస్ నాయకులు గ్రామాల ముదిరాజ్ సంఘం నాయకులు ముదిరాజ్ సంఘం పెద్దలు గ్రామస్తులు తదితరులున్నారు.

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి



- ఆర్జిన్ హైస్కూల్ ప్రిన్సిపాల్ అర్చన ప్రమోద్ కుమార్
- ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు

నవతెలంగాణ-పటాన్‌చెరు

మహిళలు మగవారికి ధీటుగా అన్ని రంగాల్లో రాణించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆర్జిన్ హైస్కూల్ ప్రిన్సిపాల్ అర్చన ప్రమోద్ కుమార్ అన్నారు. పటాన్‌చెరు పట్టణంలోని గౌతమ్ నగర్ ఆర్జిన్ హైస్కూల్లో శనివారం ప్రపంచ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ అర్చన ప్రమోద్ కుమార్ మాట్లాడుతూ.. ప్రతీ మహిళామూర్తికి అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఆర్జిన్ హై స్కూల్ తరపున శుభాకాంక్షలు తెలిపారు. మహిళలు అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలని ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న మహిళలకు తమ వంతుగా సహాయ సహకారాలు అందిస్తామన్నారు. మహిళలకు ఉచితంగా స్పోకెన్ ఇంగ్లీష్, కంప్యూటర్ కోర్స్, కుట్టు మిషన్ శిక్షణ. కార్యక్రమాన్ని ఏప్రిల్ నెలలో ప్రారంభిస్తామని మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఇతర వివరాల కోసం ఫోన్ నెంబర్ 8985550879 సంప్రదించాలన్నారు. అంతకుముందు వివిధ రకాలైన ఆటల పోటీలు నిర్వహించి.. ఉత్తమ ప్రతిభ కనబరిచిన మహిళలకు బహుమతి ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ప్రజా వ్యతిరేక విధానాలను వ్యతిరేకించాలి

ఏప్రిల్ 5న ఢిల్లీ లో జరిగే ర్యాలీని జయప్రదం చేయండి

నవతెలంగాణ-చేర్యాల



బీజేపీ కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, రైతు, కూలీల, ప్రజావ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ సీఐటీయూ, రైతు, వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఏప్రిల్ 5న ఢిల్లీలో జరిగే మహా ర్యాలీని జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షురాలు దాసరి కళావతి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి రాళ్ల బండి శశిధర్, రైతు సంఘం జిల్లా కార్యదర్శి శెట్టిపల్లి సత్తిరెడ్డి పిలుపునిచ్చారు. మండల కేంద్రంలోని వాసవీగార్డెన్‌లో శనివారం సీఐటీయూ, రైతు, వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి గొర్రె శ్రీనివాస్ అధ్యక్షతన మండల సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మికులు, వ్యవసాయ కూలీలు, రైతులు బీజేపీ కేంద్ర ప్రభుత్వ విధానాల వల్ల అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజల మీద విపరీతమైన భారాలు మోపుతూ నిత్యావసర వస్తువుల ధరలను పెంచుతూ ప్రభుత్వ రంగ సంస్థలను అప్పనంగా బడా కార్పొరేట్లకు కట్టబెడుతూ ప్రజల సంక్షేమాన్ని మరిచి ప్రభుత్వం వ్యవహరిస్తుందని విమర్శించారు. మతోన్మాద అనుకూల విధానాలు, రైతు, కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను తక్షణం విరమించుకోవాలని డిమాండ్ చేశారు. ఇలానే కొనసాగితే దేశంలో కార్మికుల, రైతుల, ప్రజల మనుగడ సాగదన్నారు. హక్కుల పరిరక్షణ కోసం దేశంలో లౌకిక ప్రజాస్వామ్య విలువల పరిరక్షణ కోసం ఏప్రిల్ 5న ఢిల్లీలో జరిగే మహార్యాలీని జయప్రదం చేయాలన్నారు. ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రజా చైతన్యం కోసం గ్రామ గ్రామాన పెద్ద ఎత్తున ప్రచార కార్యక్రమాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో రైతు సంఘం సీనియర్ నాయకులు నక్కల యాదవ రెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు కొంగరి వెంకట మావో, బండ కింది అరుణ్ కుమార్, రాళ్ల బండి నాగరాజు,సిఐటియు నాయకులు రాళ్ల బండి భాస్కర్, రేపాక కుమార్ వ్యవసాయ కార్మిక సంఘం పట్టణ కార్యదర్శి బోయిని మల్లేశం, రైతు సంఘం నాయకులు మోకు దేవేందర్ రెడ్డి, స్వర్గం శ్రీకాంత్, ఆముదాల నర్సిరెడ్డి, గుండ్ర రవీందర్, దర్శనం రమేష్, పొనుగోటి శ్రీనివాస్ రెడ్డి, ఎండి కరీం, ఇస్మాయిల్, గర్నపెల్లి చంద్రం తదితరులు పాల్గొన్నారు.

లారీ ఢీకొని ఆటో డ్రైవర్ మృతి

నవతెలంగాణ-పటాన్‌చెరు



ఆటోను వెనుక నుంచి లారీ బలంగా ఢీకొట్టడంతో వ్యక్తి మృతి చెందిన ఘటన పటాన్‌చెరు పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పటాన్‌చెరు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. జహీరాబాద్ పట్టణానికి చెందిన మహమ్మద్ జాకీర్ (44) ఆటో డ్రైవర్‌గా పని చేస్తున్నాడు. అయితే శుక్రవారం సాయంత్రం తన ఆటోలో ప్యాసింజర్లను తీసుకొని హైదరాబాద్ వెళ్లి తిరిగి జహీరాబాద్ బయలుదేరాడు. అదే రోజు మధ్య రాత్రి అందాదా ఒకటిన్నర గంటల సమయంలో మండల పరిధిలోని లక్డారం గ్రామ శివారులోని పంజాబీ దాబా వద్దకు రాగానే వెనకవైపు పటాన్‌చెరు నుండి సంగారెడ్డి వైపు వెళ్తున్న లారీ అతివేగంగా, జాకీర్ ఆటోని ఢీకొట్టింది. దీంతో జాకీర్ తలకు, ఇతర చోట్ల బలమైన గాయాలు తగిలి అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుని కొడుకు మహమ్మద్ రిజ్వాన్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ ప్రసాద్ రావు తెలిపారు.

నవతెలంగాణ 2
సంగారెడ్డి
ఆదివారం 12 మార్చి 2023

కష్టపడి, ఇష్టపడి చదివితేనే మంచి మార్కులు సాధిస్తారు

నవతెలంగాణ-సదాశివపేట



విద్యార్థులు కష్టపడి, ఇష్టపడి చదివితేనే పరీక్షల్లో మంచి మార్కులు సాధిస్తారని గ్రాడ్యుయేట్ అసోసియేషన్ అధ్యక్షులు బాగెల్కర్ విశాల్ అన్నారు. త్వరలోనే పరీక్షలు జరగనున్న నేపథ్యంలో స్థానిక బసవ సేవాసదన్ ఫంక్షన్ హాల్‌లో పట్టణంలోని పలు పాఠశాలల విద్యార్థులకు అవగాహన కార్యక్రమం ద్వారా ఆత్మవిశ్వాసం కలిగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులు తమ వ్యక్తిత్వాన్ని పెంపొందించుకోవడంతో పాటు జీవితంలోని ప్రతీ అంశంలోనూ మంచి ప్రతిభ కనబర్చాలన్నారు. పరీక్షలు సమీపించాయని ప్రతీ ఒక్కరూ కష్టపడి చదివి తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలన్నారు. సెల్‌ఫోన్ చాటింగులు, గేమ్స్ వంటి వాటికి దూరంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో యోగా శిక్షణ శివకుమార్, ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ముత్యాలమ్మ ఆలయ నిర్మాణానికి భూమిపూజ

నవతెలంగాణ-గుమ్మడిదల



మండల పరిధిలోని కానుకుంటలో గల పురాతన ముత్యాలమ్మ ఆలయ పునర్‌నిర్మాణం కోసం ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి మండల ప్రజా ప్రతిని ధులతో కలిసి శనివారం భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నియోజకవర్గంలో అన్ని గ్రామాల్లో దేవాలయాలకు పెద్దపీట వేశామన్నారు. గ్రామంలో ఇప్పటికే పలు దేవాలయాలు నిర్మించామని.. గ్రామస్తులు కోరిక మేరకు ముత్యాలమ్మ ఆలయానికి కూడా భూమి పూజ చేశామన్నారు. త్వరలోనే నిర్మాణ పనులు పూర్తి చేస్తామన్నారు. ఎంపీపీ సద్ది ప్రవీణ విజయభాస్కర్ రెడ్డి, వైస్ ఎంపీపీ నక్క మంజుల వెంకటేష్ గౌడ్, జెడ్పిటిసి కుమార్ గౌడ్, సర్పంచ్ బేకు నీలమ్మ, ఉప సర్పంచ్ పలువు గోవర్ధన్ రెడ్డి, వార్డు సభ్యులు నక్క విశాల్ గౌడ్, కుమ్మరి వెంకటేష్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మహమ్మద్ హుస్సేన్, రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి, దామోదర్ రెడ్డి, ప్రవీణ్ రెడ్డి, ఎండి ఫయాజ్ షరీఫ్, పార్టీ నాయకులు, కార్యకర్తలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే రాజయ్యపై చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ-సదాశివపేట

మహిళా ప్రజా ప్రతినిధుల పట్ల స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే రాజయ్య లైంగిక వేధింపులకు పాల్పడుతున్నాడని.. ఆయన్ను వెంటనే ఎమ్మెల్యే పదవి నుంచి తొలగించాలని సీపీఐ పట్టణ కార్యదర్శి పి.వినోద రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఎమ్మెల్యే రాజయ్యపై గతంలో కూడా ఆరోపణలు వచ్చాయని.. అయినప్పటికీ ఎందుకు చర్యలు తీసుకోలేదని ప్రశ్నించారు. మహిళలను వేధించినట్టు పోలీస్ స్టేషన్‌లో కూడా అతనిపై కేసులు నమోదు అయ్యాయని.. అయినప్పటికీ ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరించడం సరికాదన్నారు. అధికార పార్టీకి చెందిన మహిళా సర్పంచ్ పట్ల రాజయ్య వ్యవహరించిన తీరు సిగ్గు చేటన్నారు. మహిళలను గౌరవించాల్సిన ఎమ్మెల్యే.. ఒక బాధ్యతయుత పదవీలో ఉండి కూడా ఇలా వేధింపులకు పాల్పడం నిజంగా హేయమైనా చర్య అన్నారు. వెంటనే రాజయ్యపై ప్రభుత్వం చర్యలు తీసుకుని.. ఎమ్మెల్యే పదవి నుంచి తీసివేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ముంగి మరియమ్మ ముంగి రమేష్, గోసోదిన్, బిపాషా తదితరులు పాల్గొన్నారు.



పేదింటి పెండ్లిళ్లకు నీలం మధు సాయం

నవతెలంగాణ-జిన్నారం

మండలం కేంద్రమైన జిన్నారానికి చెందిన ఈదిగాని యాదయ్య కుమారుడు రాజు వివాహానికి, మండల పరిధిలోని పెద్దమ్మగూడెం గ్రామానికి చెందిన కూతల దాసు యాదవ్ కుమారుడు మహేష్ యాదవ్‌ల వివాహానికి బీఆర్ఎస్ రాష్ట్ర నేత నీలం మధు ముదిరాజ్ శనివారం పుస్తెమెట్టెలను సాయంగా అందజేయించారు. ఈ మేరకు జిన్నారం ఎన్ఎంఆర్ యువసేన సభ్యులు జిన్నారం మాజీ ఎంపిటిసి పుట్టి భాస్కర్ ఆధ్వర్యంలో సదరు కుటుంబాలను కలిసి ఈ సాయాన్ని అందజేశారు. సత్యనారాయణ, కావలి శేఖర్ పుట్టి వీరస్వామి,రాళ్లకత్వ వినోద్, ఎర్రవల్లి రవి, నరసింహులు, జంగోని దుర్గయ్య, అంబటి కృష్ణ నీలం, రాము, మహమ్మద్ సాజిద్, నాగేష్, ఎండి వహీద్, సాయిరెడ్డి, నాగ శివారెడ్డి, సత్యనారాయణ, నీలం వెంకటేష్, విష్ణు తదితరులు పాల్గొన్నారు.



ఘనంగా చంద్రారెడ్డి వివాహా వార్షికోత్సవ వేడుకలు

నవతెలంగాణ-ఐడిఏబొల్లారం

బీఆర్ఎస్ జిల్లా సీనియర్ నాయకులు, బొల్లారం మున్సిపల్ కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి వివాహ వార్షికోత్సవ వేడుకలను అభిమా నులు, శ్రేయోభిలాషులు శనివారం ఘనంగా నిర్వహించారు. ముందుగా స్థానిక బాలాజీనగర్ శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో చంద్రారెడ్డి దంపతులు ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా మా అంబి మహిళా సేవా సమితి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించి ప్రమీల-చంద్రారెడ్డి దంపతులను గజమాలతో సన్మానించారు. అనంతరం వారు కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా అభిమానులు, శ్రేయోభిలాషులు భారీగా తరలివచ్చి పెళ్లి రోజు శుభాకాంక్షలు తెలిపారు. కాగా ఆలయ కమిటీ సభ్యులు ఆయనను ఘనంగా సన్మానించారు. వేడుకల్లో పాల్గొన్న అభిమానులకు శ్రేయోభిలాషులకు అన్నదాన కార్యక్రమాలు చేపట్టారు. అందరి ఆశీస్సులు ప్రేమ ఎల్లప్పుడూ ఇలాగే ఉండాలని కోరుకుంటూ శుభాకాంక్షలు తెలిపిన ప్రతీ ఒక్కరికి చంద్రారెడ్డి ధన్యవాదాలు తెలిపారు. కౌన్సిలర్స్ రాధా, జయమ్మ, చంద్రయ్య, రాష్ట్ర కార్మిక నాయకులు వి.వరప్రసాద్ రెడ్డి, ధర్మ రెడ్డ, పెంట రెడ్డి, రాజు (మాజీ ఎంపీటీసీ), సంపత్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, రాజ్ గోపాల్, రమణయ్య, చక్రపాణి, వెంకటయ్య, దినసాథ్, ధర్మ రావు, నర్సింహా రాజు, లఖన్, శేఖర్, శ్రీను, జంగిరెడ్డి, సత్యనారాయణ, రవితేజ, దిగంబర్ తదితరులు పాల్గొన్నారు.

గుండెపోటుతో ఆటో డ్రైవర్ మృతి

నవతెలంగాణ-పుల్కల్



గుండెపోటుతో ఆటో డ్రైవర్ మృతి చెందిన ఘటన సంగారెడ్డి పట్టణంలో శని వారం జరిగింది. మృతుని కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. పుల్కల్ మండల కేంద్రానికి చెందిన పెద్దాపురం యాదగిరి(30) సంగారెడ్డి పట్టణంలో ఆటోనడుపుతూ కుటుంబంతో కలిసి అక్కడే నివసిస్తున్నాడు. అయితే రోజువారీ లాగనే శనివారం ఉదయం ఆటో తీసుకుని బయటికి వెళ్లాడు. ఈ క్రమంలో ఒక్కసారిగా గుండెపోటుతో కుప్పకూలాడు. గమనించిన తోటి ఆటో వాళ్లు వెంటనే అతన్ని సంగారెడ్డి ప్రభుత్వాస్పత్రికి తరలించారు. వైద్యం అందు తుండగానే పరిస్థితి విషమించి యాదగిరి మృతి చెందాడు. మృతుని భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. ఇంటి పెద్ద మృతితో వారి కుటుంబం రోడ్డున పడిందని.. ప్రభుత్వమే ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.



నేటి తరానికి మహిళలే ఆదర్శం

నవతెలంగాణ-సదాశివపేట

అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాల్లో భాగంగా 4వ రోజు సదాశివపేట పట్టణంలోని 12వ వార్డులో కౌన్సిలర్ పులిమామిడి రాజు ఆధ్వర్యంలో వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కృష్ణారెడ్డి మరియు వార్డ్ కౌన్సిలర్ పులిమామిడి రాజు మహిళలతో కలిసి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పులి మామిడి రాజు మాట్లాడుతూ.. ముందుగా మహిళలందరికీ శుభాకాంక్షలు తెలిపారు. స్త్రీ లేకపోతే జననం లేదన్నారు. మహిళలు అన్ని రంగాల్లో రాణించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళా సాధికారతే లక్ష్యంగా ముందుకు పోతున్నదన్నారు. స్త్రీలకు ఉద్యోగ, ఉపాధి, డ్వాక్రా రుణాలు, ప్రభుత్వ ఆసుపత్రులలో మెరుగైన వైద్య సేవలు, సుఖ ప్రసవాలు, కేసీఆర్ కిట్ వంటి అనేక సంక్షేమ పథకాలను అందజేస్తున్న ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్‌కే దక్కుతుందన్నారు.. అనంతరం మహిళలను పులిమామిడి రాజు దంపతులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో డ్వాక్రా గ్రూప్ పిఆర్పి, ఆర్పిలు, డ్వాక్రా గ్రూప్ మహిళలు, ఏఎన్ఎంలు, వార్డు మహిళలు పాల్గొన్నారు.

భూసేకరణ వేగవంతం చేయండి

నవతెలంగాణ-సంగారెడ్డి



బసవేశ్వర, సంగమేశ్వర ఎత్తిపోతల ప్రాజెక్ట్‌లకు సంబంధించి భూ సేకరణ వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్ సంబంధిత రెవిన్యూ డివిజనల్ అధికారులకు ఆదేశించారు. కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో అదనపు కలెక్టర్ వీరారెడ్డితో కలిసి బసవేశ్వర సంగమేశ్వర లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులకు సంబంధించిన భూ సేకరణ, పనుల పురోగతిపై నీటిపారుదల శాఖ అధికారులు, సంబంధిత రెవిన్యూ డివిజనల్ అధికారులు, మండల తహసిల్దార్లతో శనివారం కలెక్టర్ సమావేశం నిర్వహించారు. బసవేశ్వర, సంగమేశ్వర ఎత్తిపోతల ప్రాజెక్టులకు ఇప్పటివరకు సేకరించిన భూమి ఇంకా సేకరించాల్సిన భూ వివరాలను ఆయా రెవిన్యూ డివిజనల్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. బసవేశ్వర ప్రాజెక్టుకు సంబంధించి బోరంచ, రాంతీర్థ్ లలో పంప్ హౌస్‌ల నిర్మాణానికి భూసేకరణకుగాను బోరంచలో భూసేకరణ పూర్తయిందని,రామ్ తీర్థ్‌లో భూసేకరణ పూర్తి కావొచ్చిందని నారాయణఖేడ్ ఆర్డిఓ కలెక్టర్‌కు వివరించారు. సంగమేశ్వరకు సంబంధించి హెూతి(కె), చిన్న చెల్మెడలలో పంప్ హౌస్‌ల నిర్మాణానికి భూ సేకరణ చేస్తున్నట్లు సంబంధిత రెవిన్యూ డివిజనల్ అధికారులు కలెక్టర్ దృష్టికి తీసుకు వచ్చారు. ఈనెల 20లోగా హెూతి (కె),రామ్ తీర్థ్, చిన్న చెల్మెడలలో భూసేకరణ పూర్తి చేసి, నీటిపారుదల శాఖకు స్వాధీనం చేయాలని ఆర్డీవోలకు సూచించారు. ఆయా మండలాల తహసీల్దార్లు ప్రత్యేక దృష్టి సారించి నిర్ణీత సమయంలోగా భూసేకరణ పూర్తి చేయాలని ఆదేశించారు. భూమి స్వాధీనం చేసిన వెంటనే ముందుగా పంప్ హౌస్‌ల పనులు ప్రారంభించేలా చర్యలు చేపట్టాలని నీటిపారుల శాఖ ఎస్ఈ మురళీధర్‌కు సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ వీరారెడ్డి, నీటిపారుదల శాఖ ఎస్ఈ మురళీధర్, జహీరాబాద్, నారాయణఖేడ్ ఈఈలు విజయ్ కుమార్, భీమ్, డిఈలు జలంధర్, రాజ్యలక్ష్మి, ఉదయ భాస్కర్, రెవిన్యూ డివిజనల్ అధికారులు నగేష్, రమేష్ బాబు, అంబాదాస్ , ల్యాండ్ సర్వే డిప్యూటీ ఇన్‌స్పెక్టర్లు, సంబంధిత మండలాల తహసీల్దారు పాల్గొన్నారు.

కల్బుర్గిలో అంతరాష్ట్ర పోలీసుల సమావేశం



నవతెలంగాణ-జహీరాబాద్

నేరాల నివారణకు కర్ణాటక, మహారాష్ట్ర పోలీసులతో కలసి విధులు నిర్వహించేందుకు అంతరాష్ట్ర పోలీసుల సమావేశంలో ఏకగ్రీవంగా తీర్మానించినట్టు జహీరాబాద్ సిఐ తోట భూపతి తెలిపారు. కర్ణాటక రాష్ట్రంలోని కల్బుర్గిలో శనివారం అంతరాష్ట్ర పోలీసుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో కల్బుర్గి అడిషనల్ ఎస్పీ శ్రీనిధి, డీఎస్పీ ఉజన్నప్పలతో పాటు సిబ్బంది పాల్గొన్నారు. త్వరలోనే కర్ణాటకలో ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో సరిహద్దుపై తీసుకోవాల్సిన చర్యలు, నేరాల నివారణకు పరస్పర సహకారం, గుర్తుతెలియని మృతదేహాల గుర్తింపుకు సహకారం, వాంటెడ్ నేరస్తుల పట్టుకునేందుకు పరస్పర అంగీకారానికి అంగీకరించినట్టు తెలిపారు. కర్ణాటక రాష్ట్రంలో జరుగుతున్న శాసనసభ ఎన్నికలకు సరిహద్దు ప్రాంతంలో ఉన్న జహీరాబాద్, నారాయణ పేట, వికారాబాద్ పోలీసులు సహకరించాలని కర్ణాటక పోలీసులు చేసిన పలు విజ్ఞప్తులను, సూచనలను తమ జిల్లా అధికారులకు తెలియపరచి వారి ఆదేశాల మేరకు చర్యలు చేపట్టనున్నట్టు తెలిపామని సీఐ చెప్పారు. ఈ సమావేశంలో సంగారెడ్డి డీసీఆర్‌బి సీఐ రమేష్, జహీరాబాద్ మండలంలోని చిరాకుపల్లి ఎస్సై కాశీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

మునిపల్లి కల్లుగీత పారిశ్రామిక సహకార సంఘం నూతన అధ్యక్షుడిగా రమేష్

నవతెలంగాణ-సంగారెడ్డి



కల్లుగీత కార్మిక సంఘం సంగారెడ్డి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మునిపల్లి కల్లుగీత పారిశ్రామిక సహకార సంఘం నూతన అధ్యక్షుడిగా రమేష్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా రమేష్ గౌడ్‌ను శాలువాతో సత్కరించి ఘనంగా సన్మానించారు. అనంతరం ఆ సంఘం జిల్లా అధ్యక్షులు ఆశన్న గౌడ్ మాట్లాడుతూ.. సొసైటీ ప్రెసిడెంట్‌గా నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు రమేష్ గౌడ్.. గ్రామాల సొసైటీ అభివృద్ధి కోసం, అక్కడున్న కల్లు గీత కార్మికుల ఉపాధి కోసం కృషి చేయాలని కోరారు. అనేక ఏండ్ల నుంచి రమేష్ గౌడ్ నిరంతరం గౌడ కులస్తుల సంక్షేమం కోసం, వృత్తిరక్షణ కోసం, కార్మికుల ఉపాధి కోసం ఎన్నో పోరాటాలు నిర్వహించారన్నారు. నిస్వార్థం తోటి పనిచేసే ఆయన్ను అధ్యక్షులుగా ఎన్నుకోవడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో సంగం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ జంగన్న గౌడ్, జిల్లా కమిటీ సభ్యులు శ్రీనివాస్ గౌడ్, హరీష్ గౌడ్, జై గౌడ జిల్లా ప్రధాన కార్యదర్శి కుమార్ గౌడ్, నాయకులు నరసింహ గౌడ్, సతీష్ గౌడ్ పాల్గొన్నారు.

అభివృద్ధికి చిరునామాగా తెల్లాపూర్

- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి
- మున్సిపల్ పరిధిలో రూ.22.30కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన

నవతెలంగాణ-రామచంద్రాపురం



తెల్లాపూర్ మున్సిపాల్టీని అభివృద్ధికి చిరునామాగా మారుస్తున్నామని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్‌రెడ్డి అన్నారు. రూ.22 కోట్ల 30 లక్షల రూపాయల అంచనా వ్యయంతో మున్సిపల్ పరిధిలో చేపట్టనున్న మున్సిపల్ కార్యాలయం, ఫంక్షన్ హాల్, సబ్‌స్టేషన్, అంతర్గత మురుగునీటి కాలువల నిర్మాణ పనులకు శనివారం శాసన మండలి మాజీ చైర్మన్ భూపాల్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ లలితా సోమిరెడ్డి, స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి ఆయన శంకుస్థాపన చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి కేసీఆర్ ఇటీవల ప్రకటించిన రూ.25 కోట్లతో పాటు మరో రూ.25 కోట్ల అంచనా వ్యయంతో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టామన్నారు. ప్రతీ కాలనీలో ప్రజల అవసరాలకు అనుగుణంగా ప్రణాళికల రూపొందించి పెద్ద ఎత్తున నిధులు కేటాయిస్తున్నామన్నారు. అభివృద్ధిలో నిర్మాణాత్మక పాత్ర పోషించాల్సిన ప్రతిపక్షాలు కేవలం ప్రగల్భాలకే పరిమితం అయ్యాయని దుయ్యబట్టారు. ఎనిమిదేండ్ల కాలంలో నియోజకవర్గంలో వేల కోట్ల రూపాయలు అభివృద్ధి పనులు చేపట్టడంతో పాటు ప్రతీ అంశంలోనూ రాష్ట్రంలోనే ఆదర్శంగా తీర్చిదిద్దుతున్నామన్నారు. రాష్ట్ర రాజధానికి అత్యంత సమీపంలో ఉన్న తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలో ఐటీ పార్క్ కోసం ఉస్మాన్ నగర్‌లో 400 ఎకరాలు ప్రభుత్వం సిద్ధం చేసిందన్నారు. ఇప్పటికే మిషన్ భగీరథ రిజర్వాయర్ కోసం స్థలం కేటాయించడంతోపాటు రిజర్వాయర్ నిర్మాణ పనులు ప్రారంభించామన్నారు. 24 గంటల పాటు నాణ్యమైన విద్యుత్తు అందించేందుకు రూ.3 కోట్ల 20 లక్షలతో నూతన సబ్ స్టేషన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశామన్నారు. దేశంలో మతతత్వ రాజకీయాలకు పాల్పడుతున్న బీజేపీని ప్రజలు తరిమికొట్టే చెప్పే రోజులు దగ్గరలోనే ఉన్నాయని అన్నారు. అభివృద్ధి నిరోధకులుగా మారిన ప్రతిపక్షాలకు ప్రజలు గట్టి గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్ నాయకులు ఎమ్మెల్యే జీఎంఆర్ కు ఘన స్వాగతం పలికారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. మున్సిపల్ వైస్ చైర్మెన్ రాములు గౌడ్, ఆయా వార్డుల కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, భారీ సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

నైపుణ్యాన్ని పెంచడానికే మోడల్ పేపర్ల పంపిణీ



నవతెలంగాణ-జహీరాబాద్

విద్యార్థుల్లో నైపుణ్యాన్ని పెంపొందించేందుకే ఆల్ ఇన్ వన్ మోడల్ పేపర్లను పంపిణీ చేస్తున్నట్టు హైదరాబాద్ ఎమ్మెల్యే కౌసర్ మయూద్దీన్ అన్నారు. శనివారం పట్టణంలోని కసాబ్ గల్లీలో గల ఉర్దూ మీడియం పాఠశాలలోని విద్యార్థులకు మజ్లిస్ ఇత్తెహాదుల్ ముస్లిమీన్ ఆధ్వర్యంలో సాలారే మిల్లత్ ఆల్ ఇన్ వన్ మోడల్ పేపర్ల పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. మజ్లిస్ ఇత్తెహాదుల్ ముస్లిమీన్ దివంగత అధ్యక్షులు సాలారె మిల్లత్ సుల్తాన్ సలావుద్దీన్ ఒవైసీ.. ముస్లింలు కూడా విద్యారంగంలో ఎదగాలని భావించి ఆల్ ఇన్ వన్ మోడల్ పేపర్స్‌ను ప్రారంభించారన్నారు. అసదుద్దీన్ ఒవైసీ తన ప్రత్యక్ష పర్యవేక్షణలో మరింత కృషి చేసి ఈ మోడల్ పేపర్స్‌ను తయారు చేయిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల తరుపున ప్రధానోపాధ్యాయుడు ముహమ్మద్ సిరాజుద్దీన్, కౌసర్ మొహియుద్దీన్, జహీరా బాద్ అధ్యక్షులు ముహమ్మద్ అత్తర్ అహ్మద్, మజ్లిస్ నాయ కులు, షేక్ రఫీ, మొహియొద్దీన్ ఘౌరికి పూలమాల శాలువా లతో సత్కరించారు. విద్యార్థుల పనితీరును మజ్లిస్ పార్టీ అధ్యక్షులు ముహమ్మద్ అత్తర్ అహ్మద్ అభినందించారు. నారాయణ్‌ఖేడ్ మజ్లిస్ పార్టీ అధ్యక్షులు ముహమ్మద్ యూనుస్, మాజీ కౌన్సిలర్ ముహమ్మద్ కలీమ్ అమీర్ బిన్ అబ్దుల్లా, ఇమ్రాన్ అబ్దుల్ గఫార్, షేక్ ఇలియాజ్, ముహ మ్మద్ తసపుర్, అయూబ్, రాషెద్, మొహ్సిన్, షఫీ, అబ్దుల్ రహీమ్, ముజీబ్,షఫీ, అజీమ్, షరీఫ్,వలీ, సమీర్ తదితరులు పాల్గొన్నారు.

స్వయం ఉపాధి ద్వారా ఎదగాలి

నవతెలంగాణ-ఐడిఏ బొల్లారం



స్వయం ఉపాధి ద్వారా ఎదగాలని బొల్లారం మున్సిపల్ వైఎస్ చైర్మెన్, హైదరాబాద్ లయన్స్ క్లబ్ అధ్యక్షుడు లయన్ అనిల్ కుమార్‌రెడ్డి అన్నారు. శనివారం బొల్లారం మున్సిపాల్టీలో పరిధిలోని పాత కాలనీలో శివకుమార్ ఏర్పాటు చేసిన మెడికల్ స్టోర్‌ను, మెడిజెన్ జనరిక్ ఫార్మసీను ముఖ్య అతిథిగా హాజరై ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా స్టోర్ నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు.కార్యక్ర మంలో బొల్లారం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నిరుపయోగంగా డంపింగ్‌యార్డులు

- రోడ్డుపైనే చెత్త డంపింగ్.. ఆపై కాల్చుతున్న వైనం
- పొగ, దుర్గంధంతో స్థానికులకు తీవ్ర ఇబ్బందులు

నవతెలంగాణ-మునిపల్లి





గ్రామీణ ప్రాంతాల్లో పరిశుభ్రతతో పాటు, సేంద్రీయ ఎరువుల తయారీ కోసమని ఓ బృహత్ ప్రణాళికతో ప్రభుత్వం డంపింగ్ యార్డులను నిర్మించినప్పటికీ.. క్షేత్రస్థాయిలో వాటి వినియోగం మాత్రం శూన్యంగా ఉన్నది. ప్రజాప్రతినిధులు, అధికారుల నిర్లక్ష్యంతో డంపింగ్‌యార్డులు నిరుపయోగంగానే మిగిలిపోతున్నాయి. దీంతో రోడ్లపై ఎక్కడపడితే అక్కడే ప్రజలు చెత్తను వేస్తున్నారు.

మునిపల్లి మండలంలోని పెద్దచెల్మడ గ్రామంలో ఇదే దుస్థితి నెలకొన్నది. అధికారులు, ప్రజాప్రతినిదుల నిర్లక్ష్యంతో డంపింగ్ యార్డ్ ఉపయోగంలో లేక చెత్తను ఎక్కడ పడితే అక్కడే పారవేస్తున్నారు. గ్రామంలో మురికి కాలువల ద్వారా సేకరించిన చెత్తను డంపింగ్‌యార్డ్‌కు తరలించకుండా కంకోల్-కప్పాడు రహదారికి పక్కల వేస్తూ.. అక్కడే కాల్చి వేస్తున్నారు. దీంతో పొగ వ్యాపించి రహదారి వెంట వెళ్లే వందలాది వాహనచోదకులకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అంతేకాకుండా దట్టమైన పొగ, తీవ్ర దుర్గంధంతో చుట్టు పక్కల గల పిల్లలు ఊపిరి తీసుకోలేక నానా అవస్థలు పడుతున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఇక్కడ ఎక్కువగా ప్లాస్టిక్ వ్యర్థాలు కాల్చుతుండడంతో శ్వాసకోసమైన సంబంధమైన వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని పలువురు వాపోతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికార యంత్రాంగం తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

ఈ విషయమై పంచాయతీ కార్యదర్శి సునీత బాయి వివరణ కోరగా.. గ్రామాల్లో సేకరించిన చెత్తను రహదారి పక్కన వేసిన విషయం వాస్తవమే అన్నారు. ఇకముందు డంపింగ్ యార్డ్‌కు తరలిస్తామని.. ప్రజలకు ఇబ్బంది కలగకుండా చూసుకుంటామన్నారు.



వైభవంగా ధ్వజస్తంభం ప్రతిష్టాపన

నవతెలంగాణ-రాయికోడ్

మండలకేంద్రమైన రాయికోడ్‌లోని శ్రీరుక్మిణి పాండు రంగడి ఆలయంలో శనివారం ధ్వజస్తంభం ప్రతిష్టపన మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ముందుగా శ్రీరుక్మిణి పాండురంగడికి అభిషేకం, పూజాకార్యక్రమాలు నిర్వహించిన తదుపరి పుణ్య వచనం, గణపతి హెూమం, ధ్వజ స్తంభంకు అభిషేకం, పూజ కార్యక్రమాలు చేసి, ధ్వజ స్తంభ యంత్ర పూజ, ధ్వజస్తంభం ప్రతిష్టపన చేశారు. అనంతరం ఆలయ కమిటీ నిర్వాహకులు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థప్రసాదాలను స్వీకరించారు.

బండి సంజయ్ దిష్టిబొమ్మ దహనం

- ఎమ్మెల్సీ కవితపై చేసిన వ్యాఖ్యల పట్ల భగ్గుమన్న బీఆర్ఎస్ శ్రేణులు
- బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్
- పలుచోట్ల పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు


సంగారెడ్డి


జహీరాబాద్


జోగిపేట


నారాయణఖేడ్



మునిపల్లి

నవతెలంగాణ-సంగారెడ్డి

ఎమ్మెల్సీ కవితపై బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు, ఎంపీ బండి సంజయ్ అనుచిత వ్యాఖ్యలు చేశారని పలుచోట్ల బీఆర్ఎస్ శ్రేణులు నిరసన కార్యక్రమాలు చేపట్టారు. వెంటనే బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తూ దిష్టి బొమ్మ దహనం చేశారు. ఆయన్ను తక్షణమే అరెస్టు చేయాలని పోలీస్ స్టేషన్‌లలో ఫిర్యాదు చేశారు.

బీఆర్ఎస్ ఆధ్వర్యంలో సంగారెడ్డి కొత్త బస్టాండ్ వద్ద బండి సంజయ్ దిష్టిబొమ్మను చెప్పులతో కొడుతూ నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సంగారెడ్డి మున్సిపల్ చైర్ పర్సన్ బొంగుల విజయ లక్ష్మి మాట్లాడుతూ.. ఉన్నత స్థానంలో ఉండి ఇలాంటి వాక్యాలు చేయడం సరైంది కాదన్నారు. మహిళలకు బీజేపీ ఇచ్చే గౌరవం ఇదేనా అని ప్రశ్నించారు. బండి సంజయ్ బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎ స్ నాయకులు బొంగుల రవి, ఆత్మకూరు నాగేష్, విజేందర్ రెడ్డి, డాక్టర్ శ్రీహరి, మందుల వరలక్ష్మి, నర్సింలు, ఎంఎ. హకీమ్, కొత్తపల్లి చక్రపాణి, శ్రీనివాస్ రెడ్డి, మల్లగౌడ్, షకీల్, అజీమ్ తదితరులు పాల్గొన్నారు.

జహీరాబాద్ : జహీరాబాద్ పట్టణంలో బీఆర్ఎస్ నాయకులు, మహిళల నాయకులతో కలిసి బండి సంజయ్ దిష్టి బొమ్మ ఊరేగింపు చేసి అనంతరం దహనం చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పట్టణ మహిళా అధ్యక్షురాలు మంజుల వెంకట్ మాట్లాడుతూ.. బండి సంజయ్‌కి పిచ్చి పట్టిందని.. ఎప్పుడు ఏం మాట్లాడుతాడో అర్థం కావట్లే దని ఎద్దేవా చేశారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కక్షసాధింపు ధోరణిలో వెళ్తున్నదని దుయ్యబట్టారు. ఇలాంటి బెదిరిం పులకు సీఎం కేసీఆర్ గానీ, బీఆర్ఎస్ పార్టీ గానీ భయపడ దన్నారు. బీఆర్ఎస్ జహీరాబాద్ పట్టణ అధ్యక్షులు సయ్యద్ మోహిఉద్దీన్, మాజీ పట్టణ అధ్యక్షులు మొహమ్మద్ యాకూబ్, బీఆర్ఎస్ పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి, పట్టణ మహిళ అధ్యక్షురాలు మంజుల, సర్పంచ్ ఫోరమ్ అధ్యక్షులు రవి కిరణ్, సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

జోగిపేట : భారత జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కవిత పై అనుచిత వాఖ్యలు చేసిన బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్‌ని వెంటనే అరెస్టు చేయాలని జోగిపేట పోలీసు స్టేషన్ లో బీఆర్ఎస్, అందోల్ మున్సిపల్ అసమ్మతి కౌన్సిలర్లు వేరువేరుగా ఎస్సై సామ్య నాయక్‌కు ఫిర్యాదు చేశారు. అనంతరం బీఆర్ఎస్ పార్టీ నాయకులు స్థానిక చౌరస్తాలో బండి సంజయ్ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ మల్లయ్య, రాష్ట్ర మార్క్‌ఫెడ్ డైరెక్టర్ . జగన్ మోహన్ రెడ్డి, ఎంపీపీ జోగు బాలయ్య వైస్ ఎంపీపీ మహేశ్వర్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మెన్ ప్రవీణ్ కుమార్, కౌన్సిలర్లు దుర్గేష్, నాగరాజు, చందర్, మాజీ మార్కెట్ చైర్మెన్ నాగభూషణం, జిల్లా రైతు సమన్వయ సమితి సభ్యులు లింగా గౌడ్, మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు ప్రవీణ్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు చాపల వెంకటేశం, గోపి, పీట్ల లక్ష్మణ్, రవీంద్ర గౌడ్, సంతోష్, శ్రీనివాస్, వీరేశం, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

మునిపల్లి : ఎమ్మెల్సీ కల్వకుంట కవితపై అనుచిత వ్యాఖ్యలు చేసిన ఎంపీ బండి సంజయ్‌పై వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ మునిపల్లి మండల పరిషత్ అధ్యక్షురాలు శైలజ, జెడ్పీటీసీ సభ్యురాలు మీనాక్షి స్థానిక ఎస్సై రాజశేఖర్‌కు వినతి పత్రం అందజేశారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అనేక ఉద్యమాలు చేసి క్రియాశీలక పాత్ర పోషించిన ఎమ్మెల్సీ కవిత పై బండి సంజయ్ అనుచిత వ్యాఖ్యలు చేయడం తగదన్నారు. ఒక జాతీయ పార్టీకి రాష్ట్ర అధ్యక్షుడిగా ఉండి ఇలాంటి చౌకబారు విమర్శలు చేయడం ఆయన విజ్ఞతకు వదిలేస్తున్నామని.. సరైన సమయంలో బుద్ధి చెప్తామన్నారు. వారి వెంట ఎంపీటీసీ లక్ష్మి, బిందు కీర్తి కుమారి ఫిర్యాదు అందించిన వారిలో ఉన్నారు.

నారాయణఖేడ్ : స్థానిక రాజీవ్ చౌక్ దగ్గర బీఆర్ఎస్ నాయకులు బండి సంజయ్ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్‌పర్సన్ రుబీనాబేగం నజీబ్ మాట్లాడుతూ.. జాతీయ పార్టీకి రాష్ట్ర అధ్యక్షుడిగా ఉండి ఇలాంటి మాటలు మాట్లాడడం సిగ్గు చేటన్నారు. అతన్ని వెంటనే పదవి నుండి తొలగించి తొలగించాలని.. లేని యెడల ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామన్నారు. పార్టీ పట్టణ అధ్యక్షుడు నగేష్, ఎంపీపీ తనయుడు రమేష్ చౌహాన్, కౌన్సిలర్లు స్వప్న అభిషేక్ షెట్కార్, మూడ సంధ్యా రామకృష్ణ, నర్సింలు, కోఆప్షన్ మెంబర్లు అంబదాస్, లయిక్, గోపాల్, రుద్రారం, బొక్కస్గామ, సీతారాం తండా సర్పంచ్లు ప్రభాకర్, విజయ్ కుమార్, రాజు, బీఆర్ఎస్వి నియోజకవర్గ అధ్యక్షుడు అంజా గౌడ్, నాయకులు దుర్గయ్య, గౌస్ చిస్తీ, బసవరాజ్, తుకారం, మల్గొండ, ఇమాన్ పాల్గొన్నారు.



బండి సంజయ్ వ్యాఖ్యలకు నిరసనగా దిష్టిబొమ్మ దహనం



నవ తెలంగాణ-నర్సాపూర్

ఎమ్మెల్సీ కవితపై బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ చేసిన అనుచిత వ్యాఖ్యలను నిరసిస్తూ నర్సాపూర్ పట్టణంలోని బస్టాండ్ ఎదుట ఎమ్మెల్యే మదన్ రెడ్డి ఆధ్వర్యంలో బండి సంజయ్ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మదన్ రెడ్డి మాట్లాడుతూ మహిళ అని చూడకుండా అనుచిత వ్యాఖ్యలు చేసిన బండి సంజయ్ ఎమ్మెల్సీ కవితకు వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఇటువంటి వ్యాఖ్యలు చేయడం బీజేపీ పార్టీకి తగదని రానున్న ఎన్నికల్లో బీజేపీకి మహిళలు గుణపాఠం చెప్తారన్నారు. పీఏసీఎస్ చైర్మన్ మాచనూరి రాజు యాదవ్, మున్సిపల్ వైస్ చైర్మన్ నయిముద్దీన్, జెడ్పీటీసీ బాబ్యా నాయక్, ఇన్చార్జి ఎంపీపీ వెంకట్ నర్సింగరావు రాష్ట్ర నాయకులు శ్రీధర్ గుప్తా , నాయకులు చంద్రశేఖర్, సంధ్యారాణి ,వెంకటలక్ష్మి, బిక్షపతి పాల్గొన్నారు.

కందిలో స్వయం పరిపాలన దినోత్సవం



నవతెలంగాణ-కంది

మండలంలోని మామిడిపల్లి తాండలోని ఎంపీపీఎస్ పాఠశాలలో శనివారం స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రాంచంద్ నాయక్, ఉపాధ్యాయులు ప్రసన్న ఆనందిని, శ్రీవాణి, దీప్తి, స్రవంతి, నందిని, సుశాంత్, సాక్షి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.. అనంతరం ప్రధానోపాధ్యాయులు జగన్ మోహన్ ఉపాధ్యాయులైన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.

ఓర్వలేకనే ఎంపీపీ పదవి నుంచి తొలగించారు

- మాజీ ఎమ్మెల్సీ రాములు నాయక్
- కుటుంబ సభ్యులతో కలిసి ఎంపీపీ జ్యోతి నిరాహార దీక్ష
- మద్దతు తెలిపిన కాంగ్రెస్, బీఎస్పీ నాయకులు



నవతెలంగాణ-నర్సాపూర్

గిరిజన మహిళ ఎంపీపీ పదవిలో ఉండటాన్ని జీర్ణించుకోలేక బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఆ పదవి నుంచి తొలగింప చేశారని మాజీ ఎమ్మెల్సీ రాములు నాయక్ , టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆవుల రాజిరెడ్డి, టీపీసీసీ రాష్ట్ర నాయకులు ఆంజనేయులు గౌడ్‌లు మండిపడ్డారు. శనివారం నర్సాపూర్‌లోని అంబేద్కర్ చౌరస్తాలో అనర్హత వేటుపడిన ఎంపీపీ జ్యోతి సురేష్ నాయక్ కుటుంబ సభ్యులతో కలిసి నిరాహార దీక్ష చేపట్టారు. వీరికి కాంగ్రెస్, బీఎస్పీ నాయకులు మద్దతు తెలిపారు. ఈ దీక్షా శిబిరాన్ని ఉద్దేశించి మాజీ ఎమ్మెల్సీ రాములు నాయక్, టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆవుల రాజిరెడ్డి, టీపీసీసీ రాష్ట్ర నాయకులు ఆంజనేయులు గౌడ్‌లు మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే మదన్ రెడ్డి, మహిళా కమిషన్ చైర్ పర్సన్ సునీత రెడ్డితో పాటు ఇతర బీఆర్ఎస్ నాయకులు అధికారులతో కుమ్మక్కై, రాజ్యాంగబద్ధంగా ఎన్నికల్లో ఎన్నికైన ఎంపీపీ జ్యోతి సురేష్ నాయక్ పుట్టిన తేదీ చెల్లదని వయస్సు చిన్నదిగా ఉందని ఎంపీపీ పదవికి అర్హత లేదని సస్పెండ్ చేయించడం సిగ్గుచేటన్నారు. మూడు సంవత్సరాల పదవి కాలం గడిచిన తర్వాత ఈ విధంగా పదవి నుంచి తొలగించడం అధికార పార్టీ నాయకులకు తగదని వారు మండిపడ్డారు. ఎస్టీ కోటాలో ఉన్న పదవిని అగ్రవర్ణాల కులాలకు కట్టబెట్టడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ఎమ్మెల్యే మదన్ రెడ్డి ఇతర పార్టీల నాయకులు కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారన్నారు. అధికారులు అధికార పార్టీ నాయకులకు తొత్తులుగా వ్యవహరిస్తూ ఎంపీపీ జ్యోతిని పదవి నుంచి తొలగించడమే ఇందుకు నిదర్శమని వారు పేర్కొన్నారు. తండాలోని గిరిజనుల ఓట్లతో గెలుపొంది ఈ విధంగా గిరిజనుల ఆడబిడ్డను పదవి నుంచి తొలగించడం అన్యాయమన్నారు. రానున్న ఎన్నికల్లో ఎమ్మెల్యే మదన్ రెడ్డిని, సునీత రెడ్డిలను గిరిజన తండాల ప్రజలు ఏ విధంగా గెలిపిస్తారో చూస్తామన్నారు. గిరిజనులకు అన్యాయం చేస్తున్న నాయకులను ఇప్పటికైనా గిరిజన మహిళ అయినా జ్యోతిపై వేసిన అనర్హత వేటును ఎత్తివేయాలని, లేని పక్షంలో ఎమ్మెల్యే మదన్ రెడ్డికి బీఆర్ఎస్ పార్టీకి ప్రజలే తగిన బుద్ధి చెప్తారని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీనివాస్ గుప్తా, రిజ్వాన్, శ్రీనివాస్ రెడ్డి, హకీం, మణిదీప్, ఉదయ్, తదితరులు ఉన్నారు.

లాభసాటి పంటను పండించి రైతులు ఆర్థికంగా ఎదగాలి



నవతెలంగాణ-చేగుంట

రైతు ఉత్పత్తిదారుల సంస్థలో చేరి, వ్యవసా యాన్ని లాభసాటిగా మార్చుకోవలని దుబ్బాక శాసనసభ్యులు మాధవ నేని రఘునందన్ రావు పేర్కొన్నారు. చేగుంట మండలం కరీంనగర్ (కన్యారం) గ్రామంలో శనివారం ఏకలవ్య ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో సిరుల మాగాని రైతు సంఘం కంపెనీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులందరూ ఏకతాటిపై ఉండి లాభసాటి పంటలు పండించి ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నారు. రైతులు ప్రస్తుత కూరగాయ పంటలతో పాటు మార్కెట్లో ఉన్న డిమాండ్ పంటలను సాగు చేయాలని, ప్రతి రైతు ఏకలవ్య ఫౌండేషన్‌లో రూ,1350తో సభ్యత్వం తీసుకోవాలని, సభ్యత్వం తీసుకున్న వారికి వ్యవసాయ పరికరాలు సబ్సిడీపై ఇస్తారన్నారు. ప్రభుత్వ పథకాలను సక్రమంగా అమలు చేసుకోవచ్చన్నారు. దళారి వ్యవస్థను అదుపు చేయడం ద్వారా పంట ఉత్పత్తిని విలువ జోడింపు చేయడం ద్వారా అధిక ఆదాయాన్ని పొందవచ్చన్నారు. రైతులు పండించే పంటల ఉత్పత్తికి అవసరమైన నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, సేంద్రియ పదార్థాలు, అవసరమైన ధరకు సరైన సమయానికి సమకూర్చుకోవచ్చని తెలిపారు. రైతులు నష్టాల బారిన పడకుండా, అప్పుల పాలు కాకుండా ఈ సంఘం ద్వారా రైతులందరూ ఐక్యమత్యంగా ఉండి అభివృద్ధి చెందొచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామాల సర్పంచులు, సీఈవో శ్రీనివాస్, చైర్మన్ యాదగిరి, టీఎస్ సీబీబీవో ఇన్‌చార్జి సతీష్, మెదక్ ఇన్‌చార్జి రాకేష్, డైరెక్టర్‌లు ఎల్లం, శంకర్, బీజేపీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

సహకార సంఘం సబ్ స్టాప్ కృష్ణ మృతి

- భార్యకు ఉద్యోగంతో పాటు చెక్కు అందజేత
- ఉమ్మడి మండలాల పిఏసిఎస్ చైర్మన్ మెట్టు బాలకృష్ణారెడ్డి



నవతెలంగాణ-తూప్రాన్ రూరల్/మనోహరాబాద్

తూప్రాన్ సహకార సంఘ సొసైటీలో సబ్ స్టాఫ్‌గా పనిచేస్తున్న తాడేపు కృష్ణ గత కొద్ది రోజుల క్రితం మృతి చెందాడు. దాంతో భార్య అనసూయకు సంఘం తరపు నుంచి మంజూరైన రూ.85,260ల చెక్కును చైర్మన్ మెట్టు బాలకృష్ణారెడ్డి అందజేశారు. అకాలంగా మృతి చెందిన కృష్ణ కుటుంబాన్ని ఆదుకోవాలని ఆయన భార్యను సంఘంలో పని కల్పించినట్టు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సర్పంచుల ఫోరం వర్కింగ్ ప్రెసిడెంట్ చిట్కుల మహిపాల్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ కొక్కొండ దీపక్ రెడ్డి, తూప్రాన్ మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు కావేరిగారి భగవాన్ రెడ్డి , డైరెక్టర్లు జావిద్ పాషా, వెంకట్ రెడ్డి, ఉమర్, సంఘం సి.ఈ.ఓ దినేష్, సిబ్బంది పాల్గొన్నారు.

మహిమగల క్షేత్రం నారసింహ క్షేత్రం

- దర్శించుకున్న ఎంపీపీల ఫోరం జిల్లా అధ్యక్షులు



నవతెలంగాణ-తూప్రాన్ రూరల్/మనోహరాబాద్

తూప్రాన్ మున్సిపల్ కేంద్రంలో వందల సంవత్సరాల క్రితం వెలసిన కూర్మ నరసింహ స్వామి దేవాలయంలో 40వ వార్షికోత్సవ ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి శనివారం పంచామృత అభిషేకం స్వామివారి అలంకరణ ఆంజనేయ స్వామి వారికి పంచామృత అభిషేకం చందనాలంకరణ, ఆకు పూజ, అగ్ని ప్రతిష్టాపన మూల మంత్ర హవనములు, స్వామివారికి మహా నైవేద్యం, సుదర్శన హోమం కార్యక్రమాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. ఈ కార్యక్రమంలో శివంపేట ఎంపీపీ. జిల్లా ఎంపీపీల ఫోరం అధ్యక్షులు కల్లూరు హరికృష్ణ. కూర్మ నరసింహ స్వామి దేవాలయ ఉత్సవ కమిటీ అధ్యక్షులు మామిండ్ల కృష్ణ, కంటాయపాలెం వేణుగోపాల్,, శ్రీ చూర్ణం విద్యాసాగర్ ,, పేర్ల లక్ష్మణ్ తీగల అంజయ్య దేవత వెంకటేశం ఉప్పల రమేష్ అహోబిలం ప్రవీణ్ కుమార్ హరిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

15 నుంచి ఇంటర్ పరీక్షలు

నవతెలంగాణ-పెద్దశంకరంపేట : ఇంటర్మీడియెట్ వార్షిక పరీక్షలు ఈ నెల 15 బుధవారం నుంచి ప్రారంభం కానున్నట్లు ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ అవునాషిరెడి శనివారం తెలిపారు. స్థానిక కళాశాలలో పరీక్షా కేంద్రం ఉంటుందని, దీని కోసం ఏర్పాట్లు చేస్తున్నట్లు ప్రిన్సిపాల్ పేర్కొన్నారు. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు పరీక్షలు ఉంటాయన్నారు. ఇందులో ఇంటర్ ఫస్ట్ ఇయర్లో 291, సెకండ్ ఇయర్లో 236 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవుతారన్నారు. విద్యార్థులు అరగంట ముందుగానే పరీక్షా కేంద్రానికి చేరుకోవాలని ఆయన సూచించారు.

బండి సంజయ్ బేషరతుగా క్షమాపణ చెప్పాలి



నవతెలంగాణ-చేగుంట

చేగుంట మండల కేంద్రం గాంధీ చౌరస్తా బి ఆర్ఎస్ పార్టీ చేగుంట గ్రామ అధ్యక్షుడు,టీఎస్ ఎంఆర్పిఎస్ జాతీయ కార్యదర్శి ఎర్ర యాదగిరి మాదిగ ఆధ్వర్యంలో బీజేపీ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ చేసిన అనుచిత వాక్యాలు వెంటనే వెనక్కి తీసుకోవాలని, చేగుంట రహదారి గాంధీ చౌరస్తాలో మంగళవారం ధర్నా , రాస్తారోకో నిర్వహించారు. అనంతరం బండి సంజయ్ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా టీఎస్ ఎంఆర్పిఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దప్పు శివరాజ్ మాట్లాడుతూ ఎమ్మెల్సీ కవితపై చేసిన అనుచిత వ్యాఖ్యలు బండి సంజయ్ వెంటనే వెనక్కి తీసుకొని, బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. మహిళ అని చూడకుండా అసభ్యంగా, దురుసుగా, వ్యంగంగా మాట్లాడడం చాలా బాధాకరమని అన్నారు. ఈ కార్యక్రమంలో వెంకట్, సంద్రుగు రవి, బండి రాములు, ఎరుకలి లక్ష్మణ్, సురేష్ సింగ్, ధనరాజ్ సింగ్, తిరుపతి, రాములు, తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ మహిళా కార్మికులకు సన్మానం



నవతెలంగాణ-చేర్యాల

అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పు రస్కరించుకుని శనివా రం మున్సిపల్ పాలక వర్గం ఆధ్వర్యంలో చేర్యా ల పట్టణ కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయంలో మహిళా కార్మికులకు, మహిళా సిబ్బందికి శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో చైర్ పర్సన్ అంకుగారి స్వరూప రాణి,వైస్ చైర్మన్ నిమ్మ రాజీవ్ రెడ్డి, కమిషనర్ జి.రాజేంద్ర కుమార్, కౌన్సిలర్లు చెవిటి లింగం, మంగోలు చంటి, ఆడెపు నరేందర్, సందుల సురేష్, జుబేదా ఖాతూన్, తుమ్మలపల్లి లీల, ముస్త్యాల తార, ఉడుముల ఇన్నమ్మతోపాటు సిబ్బంది పాల్గొన్నారు.

అంగరంగ వైభవంగా పెద్దమ్మ తల్లి కల్యాణ మహోత్సవం



నవతెలంగాణ-చేగుంట

చేగుంట మండలం అనంతసాగర్ గ్రామంలో మంగళవారం పెద్దిరాజు పెద్దమ్మ కళ్యాణ మహోత్సవం యాదవ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. గణపతి పూజ, మంట పారాధన, అగ్ని ప్రతిష్ట, మూలమంత్ర హ్వాణంలు, మహాదాసి శీర్వచనం, పూర్ణాహుతి, అనంతరం అమ్మవారికి బోనాలు తీశారు. యాదవ సంఘం ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. పాడి పంట గ్రామ ప్రజలు పెద్దమ్మ తల్లి ఆశీర్వాదంతో అందరూ మంచిగ ఉండాలని యాదవ సంఘం సభ్యులు కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లక్ష్మి సిద్ధ రాములు, ఎంపిటిసి శోభ ఫిరంగి, చేగుంట ఎంపిటిసి ఐత వెంకట్ లక్ష్మి రఘురాములు,, ముదిరాజ్ సంఘం అధ్యక్షులు పిల్లి ఆగమయ్య, ఉపాధ్యక్షులు బోనగిరి నరసింహులు, కార్యదర్శి బిక్షపతి, సహాయ కార్యదర్శి పిల్లి దుర్గయ్య, సభ్యులు సత్యనారాయణ, మాజీ ఉప సర్పంచ్ మహేష్, బెజరమైన సిద్ధి రాములు, బిక్షపతి స్వామి దాసు సొసైటీ డైరెక్టర్లు మోహన్, సత్యనారాయణ , రఘురాములు, కుమార్, తదితరులు పాల్గొన్నారు.

ఎంపీపీ జ్యోతి అనర్హత వేటుపై ఎవరి ప్రమేయం లేదు



నవతెలంగాణ నర్సాపూర్

నర్సాపూర్ ఎంపీపీ గా ఉన్న జ్యోతి సురేష్ నాయక్‌పై అనర్హత వేటు వేయడంలో ఎవరి ప్రమేయం లేదని గ్రంథాలయ సంస్థ చైర్మన్ చంద్ర గౌడ్ జెడ్పీటీసీ బాబ్యా నాయక్, ఇన్‌చార్జి ఎంపీపీ నర్సింగ్ రావు చిప్పల్ తుర్తి ఎంపీటీసీ సంధ్యారాణిలు అన్నారు. శనివారం వారు నర్సాపూర్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. ఎంపీపీ జ్యోతి సురేష్ నాయక్ తప్పుడు పుట్టిన ధ్రువీకరణ పత్రాలు సృష్టించి ఎన్నికల్లో పోటీ చేసి ఎంపీటీసీగా గెలుపొంది ఎంపీపీ అయ్యారన్నారు. ఆమె తప్పుడు ధృవపత్రాలు సృష్టించిందని చిప్పల్ తుర్తి ఎంపిటిసి సంధ్యారాణి ఎంపీపీ జ్యోతిపై అధికారులకు ఫిర్యాదు చేశారన్నారు. ఇందుకు స్పందించిన అధికారులు విచారణ చేపట్టారు. ఈ విచారణలో జ్యోతి పుట్టిన ధ్రువీకరణ పత్రాలు తప్పుడు అని తేలడంతో ఎంపీపీపై అనర్హత వేటు పడిందన్నారు. ఇందులో ఎమ్మెల్యే మదన్ రెడ్డి, రాష్ట్ర మహిళా కమిషన్ చైర్పర్సన్ సునీత లక్ష్మారెడ్డి ఇతర నాయకుల ప్రమేయం లేదని వారు పేర్కొన్నారు. అంతేగాక వ్యక్తిగతంగా ఎమ్మెల్యేను, సునీత రెడ్డిలను విమర్శిస్తే సహించేది లేదని వారు హెచ్చరించారు. అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ప్రకారమే ఎంపీపీ పదవిపై అనర్హత వేటు పడితే వైస్ ఎంపీపీగా ఉన్న వెంకట నర్సింగరావును ఇన్చార్జి ఎంపీపీగా నియమించడం జరిగిందన్నారు. మున్సిపల్ వైస్ చైర్మన్ నహిముద్దీన్, పిఏసిఎస్ చైర్మన్ రాజు యాదవ్, మండల పార్టీ అధ్యక్షులు చంద్రశేఖర్, నాయకులు పంబల బిక్షపతి, సర్పంచులు జితేందర్ రెడ్డి, వెంకటేశం గౌడ్, వెంకటలక్ష్మి నర్సింగ్ నాయక్, సామ్యా నాయక్ ఉన్నారు.

ఎంపీపీ జ్యోతిపై వేసిన అనర్హత వేటును ఎత్తివేయాలి

లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రకాష్ రాథోడ్



నవతెలంగాణ-నర్సాపూర్

నర్సాపూర్ ఎంపీపీ జ్యోతి పైన వేసిన అనర్హత వేటును వెంటనే ఎత్తివేయాలని లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రకాష్ రాథోడ్ డిమాండ్ చేశారు. నర్సాపూర్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. స్థానిక ఎమ్మెల్యే మదన్ రెడ్డి ఎంపీపీ జ్యోతిపై కక్షగట్టి ఆమెను పదవి నుంచి తప్పించేలా అధికారులపై ఒత్తిడి తెచ్చారన్నారు. గిరిజన మహిళలను ఎంపీపీ పదవి నుంచి తప్పించి అగ్రవర్ణ కులానికి చెందిన వ్యక్తికి ఎంపీపీ పదవి కట్ట పెట్టడం ఎంతవరకు సమంజసమని ఆయన ప్రశ్నించారు. స్థానిక ఎమ్మెల్యే మదన్ రెడ్డి వెంటనే స్పందించి ఎంపీపీ జ్యోతిపై వేసిన అనర్హత వేటును ఎత్తివేసేలా చూడాలని ఆయన డిమాండ్ చేశారు. లేకుంటే నియోజకవర్గంలోని గిరిజనులను కలుపుకొని నర్సాపూర్ అంబేద్కర్ చౌరస్తాలో నిరాహార దీక్షలు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు రవి నాయక్, నాయకులు సురేష్ నాయక్, తదితరులు ఉన్నారు.

బాధితులకు ఆర్థిక సహాయం అందజేసిన జెడ్పీటీసీ



నవతెలంగాణ-నర్సాపూర్

శివంపేట మండల మండల పరిధిలోని భోజ్యా తండాకు చెందిన బానోత్ జగన్ కిడ్నీ సమస్యతో బాధ పడుతున్నాడు. ఈ విషయం తెలుసుకున్న జెడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్తా శనివారం బాధితుడిని పరామర్శించి అతని ఆస్పత్రి చికిత్స నిమిత్తం రూ. 5 వేల ఆర్థిక సాయం అందజేశారు అదే తాండకు చెందిన బానోత్ శ్రీనివాస్‌కు యాక్సిడెంట్ అయినందున అతడిని జెడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్త పరామర్శించి రూ. 5 వేల ఆర్థిక సాయం అందజేశారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ రాజు, గ్రామ కమిటీ అధ్యక్షులు రాజు, భాస్కర్ నాయక్, తండా వాసులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పేదింటి వధువు వివాహానికి పుస్తె మట్టెలు అందజేత



నవతెలంగాణ-నర్సాపూర్ : శివంపేట మండల పరిధిలోని మాల్యా తండాకు చెందిన కాట్రోత్ స్వామి నాజీ దంపతుల కూతురు సరిత వివాహానికి శనివారం సేవా రత్న అవార్డు గ్రహీత శివంపేట మండల టీఆర్ఎస్ పార్టీ కోశాధికారి బండారి గంగాధర్ పుస్తె మట్టెలు అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రాజులు పాల్గొన్నారు.

దామరకుంటలో గ్రామ దేవతలకు ఘనంగా బోనాలు



నవతెలంగాణ-మర్కుక్

మండల పరిధిలోని దామరకుంట గ్రామంలో గత మూడు రోజుల నుంచి గ్రామదేవతలకు పండుగలను నిర్వహిస్తున్నారు. శుక్రవారం గ్రామంలో నూతనంగా నిర్మించిన కనకదుర్గమ్మ కు బోనాలు తీశారు. ఆలయం వద్దకు డప్పు చప్పుడ్లతో,జమిడిక మోతలతో,శివశత్తుల నృత్యాలతో, పోతురాజుల విన్యాసాలతో బోనాలను ఊరేగిస్తూ అమ్మవారికి నైవేద్యం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు.అనంతరం డుబ్బుల వారి అద్వర్యంలో అమ్మవారి కథను చెప్పారు.ఈ కార్యక్రమంలో ఎంపీటీసిల పోరం మండలాద్యక్షులు రాజమైన కృష్ణ యాదవ్, గ్రామ సర్పంచ్ మాదరి గాయత్రి బాలనర్సయ్య, గజ్వేల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పత్తి బాబు యాదవ్, మాదరి గాయత్రి బాలనర్సయ్య, బీఆర్ఎస్ గ్రామాద్యక్షులు బి.మహేష్ యాదవ్, మాజీ సర్పంచ్ పత్తి వెంకటేష్, నాయకులు పత్తి నర్సింలు యాదవ్, సంతోష్ యాదవ్, రమేశ్ యాదవ్, సాయికుమార్ గౌడ్ తదితరులున్నారు.

శాసన మండలి డిప్యూటీ వైస్ చైర్మన్‌ను కలిసిన ముదిరాజ్‌లు



నవతెలంగాణ-ప్రజ్ఞాపూర్

శాసనమండలి డిప్యూటీ వైస్ చైర్మన్ ఎమ్మెల్సీ బండ ప్రకాష్ ముదిరాజులు ప్రజ్ఞాపూర్ ముదిరాజ్ సంఘం నాయకులు కలిశారు శుక్రవారంమర్కుక్ పెద్దమ్మ దేవాలయంలో కళ్యాణ మహోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయనకు ప్రజ్ఞాపూర్ ముదిరాజ్ సంఘం అధ్యక్షులు రొట్టెల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి కదుల్ల ఎల్లేషం, కోశాధికారి శ్రీరామ్ కృష్ణ, మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం ఆయనను శాలువాతో సన్మానించారు.ప్రజ్ఞాపూర్ గ్రామంలో నిర్మిస్తున్న త్రిశక్తి ఆలయం గురించి శాసనమండలి డిప్యూటీ చైర్మన్ తో చర్చించారు. ఎన్నో ఏళ్ల గడుస్తున్నా ముదిరాజుల లో చైతన్యం రాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం ముదిరాజులలో నాయకులు ఉన్నత స్థానాలను అభివృద్ధిస్తున్నారని రాబోయే రోజుల్లో ముదిరాజులకు మంచి రోజులు వస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ టిఆర్ఎస్ సీనియర్ నాయకులు మార్కంటి కనకయ్య, గుంటుకు రాజు, పడిగే రాజు, ఫిష్ సొసైటీ అధ్యక్షుడు ఎల్లా మల్లేశం, ఆత్మ కమిటీ డైరెక్టర్ ఎల్ల వెంకటేశం, కార్యవర్గ సభ్యుడు బిక్షపతి పాల్గొన్నారు.

బండి సంజయ్ ఖబర్దార్

నవతెలంగాణ- గజ్వేల్

ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితపై బిజెపి అధ్యక్షులు బండి సంజీవ్ చేసిన వాక్యాలను వెనుకకు తీసుకోవాలని మెదక్ ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి, గజ్వేల్ మున్సిపల్ చైర్మన్ రాజమౌళి, మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్, ఆత్మ కమిటీ డివిజన్ అధ్యక్షులు కృష్ణారెడ్డి అన్నారు. శనివారం గజ్వేల్‌లో బండి సంజీవ్ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా వారు మా ట్లాడుతూ బండి సంజయ్ ఖబర్దార్ అంటూ హెచ్చరించారు. కులాలను మతాలను రెచ్చగొడుతూ అధికారం లోకి రావాలని బీజేపీ కుట్రలు చేస్తుందని వారు మండిపడ్డారు. కరీంనగర్‌లో బండి సంజయ్ కబ్జాలు దందాలు ప్రజలకు తెలుసునని వారు పేర్కొన్నారు. కార్పొరేటర్ స్థాయి వ్యక్తివి నీచ వాక్యాలు చేసి పదవులు పొందినట్లు వారు చెప్పారు. ప్రజలు బీజేపీని తరిమికొట్టే రోజులు దగ్గరపడ్డా యన్నారు. కల్వకుంట్ల కవితపై చేసిన వాక్యాలను వెనుకకు తీసుకో వాలని లేనియెడల గజ్వేల్ నియోజకవర్గం ప్రజలు కరీంన గర్ నుంచి హైదరాబా ద్‌కు వెళ్ల కుండా అడ్డుకుంటా రని వారు హెచ్చరించారు. ఈ కార్యక్ర మంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.



సీతారామ దేవాలయంలో ఉత్సవాలు ప్రారంభం



నవతెలంగాణ -గజ్వేల్

గజ్వేల్ పట్టణములోని సీతారామ ఉమామహేశ్వర స్వామి దేవాలయంలో నూతనంగా నిర్మించుకున్న దివ్యమైన భవ్య దేవాలయంలో పున ప్రతిష్ట కార్యక్రమాలలో భాగంగా శనివారం మొదటి రోజు గురు ప్రార్థన సకల దేవతా స్వరూపిణి గోపూజ విగ్నేశ్వర పూజను నిర్వహించారు. అనంతరం స్వస్తివాచనము మంట పారాధనము అఖండ దీపస్థాపనము క్షేత్రపాలక యోగిని మాతృక నవగ్రహ సర్వతోభద్ర మండల ఏర్పాటు స్థాపితదేవత పూజలు యాగశాల ప్రవేశము అగ్ని మదనము బింబశుద్ధి స్థాపితదేవత భవనములు అత్యంత వైభవంగా నిర్వహించారు. ఆలయ కమిటీ ప్రతిష్టా మహోత్సవ కమిటీలు తెలంగాణ రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారులు స్థానిక ప్రజా ప్రతినిధులు వివిధ దేవాలయాల కమిటీలు, కార్యకర్తలు భక్తుల సమక్షంలో వైభవంగా జరిగాయి. ఈ మూడు రోజులపాటు మధ్యాహ్నం ఒంటిగంటకు సార్వజనీకా అన్న ప్రసాద వితరణ రాత్రి 7 గంటల నుంచి సాంస్కృతి కళా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని నిర్వాకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ స్పెషల్ అధికారి ముత్యంరెడ్డి, గజ్వేల్ అసిస్టెంట్ పోలీస్ కమిషనర్ రమేష్ బాబు, దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ శ్రీకాంతా రావు, గజ్వేల్ మున్సిపల్ చైర్మన్ నేతి చిన్న రాజమౌళి, మాజీ మున్సిపల్ చైర్మన్ గాడి పల్లి భాస్కర్, ఆలయ కమిటీ నిర్వాహకులు శ్రీధర్ రావు, నేతి శ్రీనివాస్, శ్రీధర్, బాల కుమార్, తదితరులు పాల్గొన్నారు. అనంతరం నిర్మాణ కమిటీ ఆధ్వర్యంలో పలువురికి సన్మానాలు నిర్వహించారు.

బండి సంజయ్ వెంటనే క్షమాపణ చెప్పాలి

- మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రాంరెడ్డి



నవతెలంగాణ-తొగుట

తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు ఎమ్మెల్సీ కవితపై బండి సంజయ్ చేసిన అనుచిత వ్యాఖ్యలు వెంట నే వెనక్కి తీసుకొని బహిరంగ క్షమాపణ చెప్పాలని మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి డిమాండ్ చేశారు. శనివారం బాధ్యతాయుతమైన ఎంపీ, బీజేపీ పార్టీ అధ్యక్షుడిగా ఉండి ఎమ్మెల్సీ కవిత మీద బండి సంజయ్ ఇలాంటి వ్యాఖ్యలు చేయడం తెలంగాణ సమాజం, మహిళ లోకం సహించదన్నారు. ప్రతిపక్ష పార్టీల మీద కేంద్ర ప్రభుత్వం సిబిఐ, ఈడి, సెబి లాంటి ప్రభుత్వ రంగ సంస్థలను ఉసిగొల్పి దుర్వినియో గం చేస్తుందని ఆరోపించారు. వేల కోట్ల బ్యాంకు రుణాలు తీసుకొని ఇతర దేశాల వెళ్లిపోయిన విజయ్ మాల్యా లాంటి ఎంతో మంది మోసగాళ్లకు మోదీ సర్కార్ కోట్లాది రూపాయల అప్పును మాఫీ చేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్ని ఇబ్బందులు ఎదురైనా ఎన్ని కుట్రలు చేసిన తెలంగాణ సమాజం బీఆర్ఎస్ పార్టీ వెంటే ఉంటుందని ధీమా వ్యక్తం చేశారు. సీఎం కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమంలో దేశానికి ఆదర్శంగా నిలిచిందన్నా రు.ఏప్రిల్14న హైదరాబాద్‌లో గౌరవ అంబేద్కర్ భారీ విగ్రహావిష్కరణ కార్యక్రమం నిర్వహించడం హర్షణీయమన్నారు.

బాధిత కుటుంబానికి అండగా ఉంటాం



నవతెలంగాణ-తొగుట

మృతుని కుటుంబాన్ని పరామర్శించి బియ్యం అందజేశామని బీజేపీ నాయకులు స్వామి రెడ్డి తెలిపారు. శనివారం మండల కేంద్రంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన అనిమెళ్ళ భూమయ్య కుటుంబాన్ని బీజేపీ నాయకులు పరామర్శించి 50 కేజీల బియ్యం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దుబ్బాక ఎమ్మెల్యే రఘు నందన్‌రావు ఆదేశాల మేరకు, బీజేపీ నాయకులు విభిషన్ రెడ్డి సహకారంతో బాధిత కుటుంబానికి 50 కేజీల బియ్యాన్ని అందజేశామన్నారు. కుటుంబానికి బీజేపీ పక్షాన అండగా ఉంటామని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు సాగర్, మహేష్, సాయికిరణ్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.



మోడీ ఈడీలకు బెదరం

- ఎంపీపీ లావణ్య అంజన్ గౌడ్



నవతెలంగాణ-ములుగు

మహిళల గురించి మాట్లాడేటప్పుడు నోరు అదుపులోకి పెట్టుకొని మాట్లాడాలని బండి సంజయ్‌ను ఎంపీపీ లావణ్య అంజన్న గౌడ్ హెచ్చరించారు. బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితపై అనుచిత వ్యాఖ్యలు చేసిన బండి సంజయ్‌పై బీఆర్ఎస్ ఎంపీపీ లావణ్య అంజన్న గౌడ్ మండిపడ్డారు. మహిళల గురించి మాట్లాడేటప్పుడు నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడాలన్నారు. తెలంగాణ మహిళా సమాజాన్ని కించపరిస్తే మహిళలు బండి సంజయ్ బట్టలూడదీసి కొడతారని హెచ్చరించారు. ఈడీ ఏం చేసేది బీజేపీ నేతలకు ముందే ఎలా తెలుస్తుందని ప్రశ్నించారు. బీజేపీ చేతిలో దర్యాప్తు సంస్థలు కీలు బొమ్మలనడానికి బీజేపీ నేతల ముందస్తు వ్యాఖ్యలే నిదర్శనమని పేర్కొన్నారు. మరొక్కసారి మహిళలను కించపరిచే విధంగా మాట్లాడితే రాష్ట్రవ్యాప్తంగా మహిళలు బండి సంజయ్‌ని తరిమి తరిమి కొడతారని హెచ్చరించారు.

రైతు రుణమాఫీ హామీని వెంటనే అమలు చేయాలి



నవతెలంగాణ-దుబ్బాక

తెలంగాణ సీఎం కేసీఆర్ ప్రకటించిన రైతు రుణమాఫీని వెంటనే అమలు చేయాలని టీపీసీసీ ఉపాధ్యక్షుడు డా.పన్యాల శ్రావణ్ కుమార్ రెడ్డి డిమాండ్ చేశారు. శనివారం దుబ్బాకలో విలేకరులతో ఆయన మాట్లాడారు. సొంతింటి నిర్మాణానికి రూ.3 లక్షలు ప్రస్తుత పరిస్థితుల్లో సరిపోవని వాటిని రూ.7 లక్షలకు పెంచాలన్నారు. పరిమితులు విధించకుండా ప్రతి గ్రామంలో ఇల్లు నిర్మించుకునే ప్రతి పేదవారికి వ్యక్తిగత గృహ నిర్మాణ సదుపాయం కల్పించాలన్నారు. అందుకు తగ్గ నిధులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. త్వరలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని, కాంగ్రెస్ పాలనలోనే ప్రతి ఒక్కరికి సమాన న్యాయం దక్కుతుందని వారు స్పష్టం చేశారు .కాంగ్రెస్ నాయకులు ఏలూరి కమలాకర్, అందె రాజిరెడ్డి చల్ల సంజీవరెడ్డి, యాద గౌడ్, పలువురు కాంగ్రెస్ కార్యకర్తలున్నారు.

ట్యాంకర్ల ద్వారా ప్రజలకు తాగునీరు అందిస్తున్న సర్పంచ్



నవతెలంగాణ-మద్దూరు

గత నాలుగు రోజుల క్రితం మిషన్ భగీరథ పైప్‌లైన్ మరమ్మతులు ఉన్నందున గ్రామాలలోకి ఈ నెల 7 నుంచి 11వ తేదీ వరకు మిషన్ భగీరథ త్రాగునీరు గ్రామాల్లోకి సరఫరా కాదని మిషన్ భగీరథ అధికారులు చెప్పడంతో ప్రత్యామ్నాయంగా మద్దూరు సర్పంచ్ జనార్దన్ రెడ్డి గ్రామంలో గ్రామపంచాయతీ ట్రాక్టర్ వాటర్ ట్యాంకర్‌తో ఇంటింటికి త్రాగునీరు సరఫరా చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు గ్రామాలలో బోర్లు వాడొద్దని చెప్తున్నారని ఇలాంటి సమయాల్లో గ్రామంలో ఉన్న బోర్లలో మోటర్లు వేసి ప్రజలకు త్రాగునీరు అందిస్తున్నామని ఆయన తెలిపారు. నాల్గవ వార్డులో పూర్తిగా మిషన్ భగీరథ పైప్ లైన్ కలెక్షన్ లేకపోవడంతో ఆ వార్డులో ప్రజలకు త్రాగునీరు రాకపోవడంతో వారికి ప్రత్యామ్నాయంగా గ్రామ పంచాయతీ ట్రాక్టర్ వాటర్ ట్యాంకర్‌తో త్రాగునీరు అందిస్తున్నామని ఆయన తెలిపారు

చట్టాలపై ప్రజలు అవగాహన కలిగి వుండాలి

- మున్సిపల్ చైర్మన్ ఆకుల రజిత



నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

ప్రజలు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని హుస్నాబాద్ మున్సిపల్ చైర్మన్ ఆకుల రజిత అన్నారు. శనివారం హుస్నాబాద్ మున్సిపల్ కార్యాలయంలో లీగల్ సర్వీసెస్ ఆధ్వర్యంలో చట్టాలపై అవగాహన సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ చట్టం దృష్టిలో అందరూ సమానమేనన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను క్రమ శిక్షణతో పెంచితే చెడు అలవాట్లకు దూరంగా ఉంటారన్నారు.సెల్ ఫోన్‌తో లాభాల కంటే నష్టాలే ఎక్కువగా ఉన్నాయన్నారు. చదువుకున్నవారే ఆన్‌లైన్ మోసాలకు గురవుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు చిత్తారి రవీందర్, ఎస్సై తోట మహేష్, మున్సిపల్ వైస్ చైర్మన్ ఐలేని అనిత, కౌన్సిలర్లు చిత్తారి పద్మ తదితరులు పాల్గొన్నారు.

మహిళలు పురుషుల కంటే శక్తివంతులు

- జూనియర్ సివిల్ జడ్జి



నవతెలంగాణ-దుబ్బాక

"మహిళలు పురుషుల కంటే అత్యంత శక్తివంతులు, ఎంతటి కష్టాన్నయినా తట్టుకునే సహనం, ఓర్పు మహిళలకు ఉంది. క్షణికావేశంలో ఎలాంటి నిర్ణయాలు తీసుకోవద్దు" అని దుబ్బాక జూనియర్ సివిల్ కోర్టు జడ్జి సల్మా ఫాతిమా అన్నారు. శనివారం దుబ్బాక పురపాలిక కేంద్రంలోని జూనియర్ సివిల్ కోర్టు ఆవరణ లో "నేషనల్ లీగల్ సర్వీసెస్ అథారిటీ,నేషనల్ కమిషన్ ఫర్ ఉమెన్" సంస్థల ఆధ్వర్యంలో మహిళలకు చట్టాల పట్ల అవగాహన కార్యక్రమం నిర్వహించారు. జడ్జి సల్మా ఫాతిమా ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. మహిళలకు ఆస్తి హక్కు, వివాహం, గృహహింస, బాల్యవివాహాలు, భరణం, ఇతర చట్టాల పట్ల మహిళలకు వివరించారు. భార్యాభర్తల తగాదాలు, ఆస్తి తగాదాలు, లైంగిక దాడి వంటివాటికి మధ్యవర్తులను సంప్రదించకుండా నేరుగా పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయాలన్నారు. గృహిణులు తమ పిల్లలతో స్నేహపూర్వక వాతావరణంలో ఉంటూ వారి ప్రవర్తనపై ఓ కన్నేసి ఉంచాలన్నారు. పిల్లలు మొబైల్ ఫోన్ వాడకాన్ని తగ్గించేలా జాగ్రత్త వహించాలన్నారు. మార్కుల కోసం పిల్లలపై ఒత్తిడి పెట్టవద్దని, ఒత్తిడి తెస్తే ఆత్మహత్యలకు పాల్పడే అవకాశం ఉందని సూచించారు. ప్రైవేట్ స్కూళ్లలో చదివి ఎక్కువ మార్కులు తెచ్చుకుంటేనే ఉన్నత స్థాయికి చేరరని, 'తాను ఓ ప్రభుత్వ పాఠశాలలో చదివి నేడు జడ్జి'ని అయ్యానని స్పష్టం చేశారు. మహిళలకు సంబంధించిన అనేక చట్టాలు ఉన్నాయని, వాటిని తెలుసుకొని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. బాల్యవివాహాలను అడ్డుకుని 100కు కాల్ చేసి పోలీసులకు ఫిర్యాదు చేయాలన్నారు. ఈ అవేర్‌నెస్ కార్యక్రమంలో దుబ్బాక సిఐ మున్నూరు కృష్ణ, ఎస్ ఐ బత్తుల మహేందర్, భూంపల్లి ఎస్ఐ గంగాధర్, పలువురు ఎస్ఐలు, కోర్టు సూపరిండెంట్ సోమశేఖర్, కోర్టు సిబ్బంది, మున్సిపల్ మెప్మా సిఓ రేణుక, ఆర్‌పిలు, అంగన్వాడి టీచర్లు, పలువురు మహిళలు పాల్గొన్నారు.

పేదలకు అండ సీఎంఆర్ఎఫ్



నవతెలంగాణ-చేర్యాల

వైద్య చికిత్సలు చేయించుకోలేక ఆర్థిక ఇబ్బందులు పడుతున్న పేద కుటుంబాలకు సీఎంఆర్ఎఫ్ అండగా ఉంటుందని బీఆర్ఎస్ యూత్ నాలుగు మండలాల ఇంచార్జి శివగారి అంజయ్య తెలిపారు. జనగామ ఎమ్మెల్యే ముత్తి రెడ్డి యాదగిరి రెడ్డి సహకారంతో చేర్యాల పట్టణ కేంద్రానికి చెందిన పుట్ట నవనీతకు రూ.50 వేలు, బి.నాగరాజుకు రూ.18 వేలు, వడ్డెర శివయ్యకు రూ. 20 వేల చొప్పున సీఎంఆర్ఎఫ్ ద్వారా మంజూరైన చెక్కులను శనివారం వారికి అంజయ్య అందజేశారు. ఈ సందర్భంగా అంజయ్య మాట్లాడుతూ పేద ప్రజలను ఆర్థికంగా ఆదుకునేందుకు ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టి అమలు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ బండెల మహిపాల్ రెడ్డి, శివరాత్రి మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీఐ హ్యూమన్ రైట్స్ సెక్రటరీగా బాలకృష్ణ గౌడ్



నవతెలంగాణ-మర్కుక్

సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలం పాములపర్తి గ్రామానికి చెందిన సామాజిక కార్యకర్త తండా బాలకృష్ణ గౌడ్ ఆర్టీఐ హ్యూమన్ రైట్స్ అడ్వకేట్ సొసైటీ మార్కుక్ మండల సెక్రటరీగా నియామకమయ్యారు. వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న బాలకృష్ణ గౌడ్ సేవలు గుర్తించి హ్యూమన్ రైట్స్ మండల సెక్రటరీగా సంస్థ ఇటీవల నియమించింది. శనివారం తండా బాలకృష్ణ గౌడ్ మాట్లాడుతూ హక్కుల కోసం మనం పోరాటం చేయడం అవసమన్నారు. ప్రతి ఒక్కరూ మానవ హక్కులతో పాటు బాధ్యతలు సక్రమంగా నిర్వహించాలన్నారు. తమను హ్యూమన్ రైట్స్ మర్కుక్ మండల సెక్రటరీగా బాధ్యతలు ఇచ్చిన సిద్దిపేట జిల్లా జాయింట్ సెక్రటరీ కుంట సత్యం, జాతీయ అధ్యక్షులు, సంస్థ ప్రతినిధులకు ధన్యవాదాలు తెలిపారు.

రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన ఎంపీపీ



నవతెలంగాణ-చేర్యాల

మండల పరిధిలోని నాగపురి గ్రామంలో గ్రామ యువత ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా క్రికెట్ టోర్నమెంట్ సందర్భంగా శనివారం ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ఎంపీపీ ఉల్లంపల్లి కరుణాకర్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నల్ల పోచమ్మ దేవస్థానం చైర్మన్ డబ్బా సత్యనారాయణ, బీఆర్ఎస్ బీసీ సెల్ మండల ఉపాధ్యక్షుడు జిడాల నవీన్, నాగపురి గ్రామ క్రీడా కమిటీ అధ్యక్షుడు శనిగరం కరణ్, నాయకులు శ్రీకాంత్, ప్రతాప్, రాజు, శివ తదితరులు పాల్గొన్నారు.

మహిళలను గౌరవిస్తేనే దేశం సంస్కరించబడుతుంది

- జిల్లా న్యాయమూర్తి టి. రాఘురాం



నవతెలంగాణ-నంగునూరు

మహిళలను గౌరవిస్తేనే సమాజం మనుగడ సాగిస్తుందని, మహిళాలు అన్ని రంగాల్లో రాణించే విధంగా చేయూతను ఇవ్వాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి టి. రఘురాం పేర్కొన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం వారోత్సవాల్లో భాగంగా శనివారం సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం ముంద్రాయిలో జాతీయ మహిళా కమిషన్, జాతీయ న్యాయ సాక్షరత్ మిషన్ సంయుక్త ఆధ్వర్యంలో మహిళా సాధికారత, స్వావలంభనపై నిర్వహించిన అవగాహన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. మహిళలకు ఉద్యోగ రంగంలోనే 33 శాతం రిజర్వేషన్ కాకుండా అన్ని రంగాల్లో అవకాశం కల్పిస్తే మెరుగైన ఫలితాలు వచ్చి సమాజం పురోగమిస్తోందన్నారు. మహిళల రక్షణ విషయంలో రాజ్యాంగం ఎన్నో రక్షణ చట్టాలను కల్పించిందని గుర్తుచేశారు. అనంతరం సీనియర్ సివిల్ జడ్జి, న్యాయ సాక్షరత కార్యదర్శి స్వాతిరెడ్డి మాట్లాడుతూ కుటుంబాలను చక్కదిద్దడంలో మహిళాల పాత్ర కీలకమన్నారు. మహిళలకు అన్ని రంగాల్లో అవకాశాలు కల్పిస్తే కుటుంబ ఆర్థిక స్వావలంబనే కాకుండా దేశం ఆర్థిక



స్వావలంబన సాధిస్తారనడంలో ఎలాంటి అతియోశక్తి లేదన్నారు. మహిళలకు ఎలాంటి న్యాయ సహాయం కావాలన్నా జిల్లా న్యాయ సేవాసాధికారత సంస్థ ఎప్పుడు సిద్ధంగా ఉంటుందన్నారు. అనంతరం సర్పంచి కమలాకర్ రెడ్డి మాట్లాడుతూ జిల్లా న్యాయాధికారులు ఇచ్చిన సందేశాలను ఉపయోగించుకుని గ్రామంలోని మహిళలు ఐక్యమత్యంతో సాధికారత, పురోగతి సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిఫెన్స్ లీగల్ చీఫ్ బాలయ్య, శ్రీకర్ రెడ్డి, రాజ్య లక్ష్మి, రేణుక, జిల్లా మహిళ సీఐ ఏబీ దుర్గా, సీనియర్ న్యాయవాదులు డీ. రవీందర్, సాదుల ఆత్మరాములు,రాజు సదానందం, ఎస్సై మహిపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

భవన నిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కరించండి

- బిల్డింగ్ అండ్ అదర్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు రాంమోహన్



నవతెలంగాణ-సిద్దిపేట అర్బన్

భవన నిర్మాణ కార్మికుల సమస్యలు తక్షణమే పరిష్కరించాలని సీఐటీయూ అనుబంధ బిల్డింగ్ అండ్ అదర్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు రామ్మోహన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం స్థానిక సీఐటీయూ కార్యాలయంలో యూనియన్ జిల్లా అధ్యక్షుడు చింతల వెంకటయ్య అధ్యక్షతన సమావేశం జరుగగా రామ్మోహన్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం భవన నిర్మాణ కార్మికులకు ఇచ్చిన హామీ ప్రకారం ఉచిత మోటార్ సైకిల్‌ని వెంటనే అందించాలని ఆయన డిమాండ్ చేశారు. ఇప్పటివరకు వాటి కోసం బడ్జెట్ కేటాయింపుకానీ రూల్స్ ఫ్రేమ్ చేసిన పరిస్థితి లేదన్నారు. 55 సంవత్సరాలు పైబడిన ప్రతి భవన నిర్మాణ కార్మికుడికి ప్రతి నెలకు రూ.5 వేల పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇల్లు లేని నిరుపేద కార్మికుడికి ఇంటి స్థలం 120 గజాలు ఇవ్వాలి, డబుల్ బెడ్ రూమ్ ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. వెల్ఫేర్ బోర్డులో నమోదు పేరు చేసుకున్న కార్మికుడికి ఆక్సిడెంట్‌లో మరణిస్తే రూ. 6 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచాలన్నారు. సహజ మరణం చెందితే రూ.6 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. సమస్యల పరిష్కారం కోసం సమరశీల పోరాటాలు నిర్వహిస్తామన్నారు. ఈ సమావేశంలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి కాముని గోపాలస్వామి, యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి చొప్పరి రవికుమార్, సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యుడు మామిడాల కనకయ్య, యూనియన్ నాయకులు సురేష్, అంతయ్య, రాములు, మల్లేశం, చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

పెద్దమ్మతల్లి కల్యాణానికి విరాళాలు అందజేత

నవతెలంగాణ-మర్కుక్





మండల కేంద్రమైన మర్కుక్‌లో గల పెద్ద కల్యాణ మహొత్సవ వేడుకలకు బీఆర్ఎస్ మర్కుక్ మండలాధ్యక్షులు మర్కుక్ కర్ణాకర్ రెడ్డి, రూ.50 వేలు, బీఆర్ఎస్ బీసీ సెల్ మండలాధ్యక్షులు మేకల కనకయ్య ముదిరాజ్ రూ.10 వేలు, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మొర్సు శ్రీనివాస్ రెడ్డి, రూ.20 వేలు, ఆత్మ కమిటి డైరెక్టర్ యావగారి సంతోష్ రెడ్డి, రూ.10 వేలు, గ్రామ సర్పంచ్ అచ్చంగారి భాస్కర్, రూ.5 వేలు విరాళాలు అందజేసి అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ముదిరాజ్ సంఘ నాయకులు దాతలను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వంటిమామిడి మార్కెట్ కమిటీ డైరెక్టర్ ప్రవీణ్ చారి, బీఆర్ఎస్ గ్రామాధ్యక్షులు టి.అజయ్ రెడ్డి, ముదిరాజ్ సంఘం నాయకులు దండు సత్తయ్య, పుట్ట అంజనేయులు, లింగ సత్యనారాయణ, తీగుళ్ల స్వామి, లింగ బాస్కర్, మహేష్, భరత్,సాయి, రమేష్, నవీన్, అబు, సంజీవులు, నాయకులు పాపోల్ల రాజు, మహేశ్, తదితరులున్నారు.

గౌడలు ఏకతాటిపైకి రావాలి

- గౌడ సామాజిక వర్గాన్ని బలోపేతం చేద్దాం
- ఫార్మర్స్ ఫస్ట్ ఫౌండేషన్ చైర్మన్ చక్రధర్ గౌడ్





నవతెలంగాణ-చిన్నకోడూరు

గీతా కార్మికుల అందరూ ఏకతాటిపైకి వచ్చి సామాజిక వర్గాన్ని అభివృద్ధి చేద్దామని ఫార్మర్స్ ఫస్ట్ ఫౌండేషన్ చైర్మన్ చక్రధర్ గౌడ్ అన్నారు. చిన్నకోడూరు మండలంలోని పెద్ద కోడూరు గ్రామంలో శనివారం 130 మంది గీతా కార్మికులకు ఐదు లక్షల ప్రమాద బీమా బాండ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వాలు గౌడ కులస్తులను పట్టించుకోవడం లేదన్నారు. గీతా కార్మికులు వృత్తి ద్వారానే జీవనం సాగిస్తున్నారని ప్రభుత్వం వారికి ప్రమాద బీమా కల్పించకపోవడం విడ్డూరమన్నారు. మా ఫౌండేషన్‌కు చాలామంది గీత కార్మికులు వచ్చి తమ బాధలను విన్నవించుకున్నారన్నారు. గీతా కార్మికుల ఐక్యత గూర్చి ఆలోచించే ఈ ప్రమాద బీమాలను అందజేస్తున్నామన్నారు. మొదటి విడతలో భాగంగా నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో గీతా కార్మికులకు ఐదు వేల బాండ్లను పంపిణీ చేయడం జరిగిందన్నారు. పార్టీలకు స్థానం లేకుండా గీతా కార్మికులందరూ ఏకతాటిపై వచ్చి సామాజిక అభివృద్ధి సాధించాలని కోరారు. నేడు ఏ ప్రభుత్వం గౌడ కులస్తులను పట్టించుకోవడంలేదని ఆరోపించారు. గ్రామంలో పలు సమస్యలను గౌడ సభ్యులు చక్రధర్ గౌడ్‌కు వివరించారు. మరోసారి గ్రామానికి వచ్చి సమస్యలపై పరిష్కార మార్గం చేద్దామన్నారు. 492 ఎకరాలు రంగనాయక సాగర్‌లో కోల్పోయి గౌడ సామాజిక వర్గం జీవనోపాధి కోల్పోయిందన్నారు, వీరికి న్యాయంగా నష్టపరిహారం అందలేదని ఆయన ధ్వజమెత్తారు. కార్యక్రమంలో ఫార్మర్స్ ఫస్ట్ ఫౌండేషన్ డైరెక్టర్ ఆరోషిక రెడ్డి, ఫౌండేషన్ ప్రతినిధులు, గౌడ సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

వివాహానికి రూ.50వేలు ఆర్థిక సహాయం

చిన్నకోడూర్ మండలం విఠలాపూర్ గ్రామంలోని ఎస్‌సి సామాజిక వర్గానికి చెందిన పంతడుపుల దుర్గయ్య లచ్చవ్వల కూతురు మాధవి వివాహం ఈ నెల 15న నిశ్చయించారు. ఇంటి పెద్ద దుర్గయ్య చనిపోవడం వల్ల యువతి వివాహం చేయడానికి చాలా ఇబ్బంది పడుతున్నారు. వీరి పరిస్థితిని గ్రామస్తులు ఫార్మర్స్ ఫస్ట్ ఫౌండేషన్ డైరెక్టర్ అరోషిక రెడ్డి దృష్టికి తీసుకువచ్చారు. వెంటనే వారి కుటుంబాన్ని కలిసి వారికి సహాయంగా రూ.50 వేలు అందజేశారు. కష్టాల్లో ఉన్న పేదవారికి మా సంస్థ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని డైరెక్టర్ అరోషిక రెడ్డి తెలిపారు.

ఎస్ఎఫ్ఐ పోరాట ఫలితంగానే హాస్టల్‌ను ప్రారంభించారు

- జిల్లా కార్యదర్శి దాసరి ప్రశాంత్

నవతెలంగాణ-సిద్దిపేట రూరల్



ఎస్ఎఫ్ఐ పోరాట ఫలితంగానే సిద్దిపేట పీజీ కళాశాల బాయ్స్, గర్ల్స్ హాస్టల్ ప్రారంభించారని జిల్లా కార్యదర్శి దాసరి ప్రశాంత్ అన్నారు. శనివారం సిద్దిపేట రూరల్ మండలం పరిధిలోని రాఘవపూర్ భారత విద్యార్థి ఫెడరేషన్ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిద్దిపేట జిల్లా కేంద్రంలో పిజి కళాశాల ఉండడం వల్ల వివిధ జిల్లాల నుంచి చదువుకోడానికి వస్తున్నారు కానీ ఇక్కడ ఉండడానికి హాస్టల్ లేదన్నారు. పీజీ అప్లికేషన్ పెట్టుకొని సీటు వచ్చిన విద్యార్థులు సిద్దిపేటకు చేరుకున్నారు కానీ ఆ సమయంలో హాస్టల్ లేదని విద్యార్థులు డబ్బులు చెల్లించి ప్రైవేట్ హాస్టల్లో చదువు కొనసాగించారని తెలియజేశారు. అదేవిధంగా పీజీ చదవాలనుకునే చాలామంది విద్యార్థులు ఇక్కడ హాస్టల్ లేదని చాలామంది పీజీ చదువుకు దూరమయ్యారని తెలిపారు. ఈ విషయం తెలుసుకొని విద్యార్థులకు హాస్టల్ ముఖ్యమని అనేకసార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినగాని పరిష్కారం లేదన్నారు. అందులో భాగంగానే అనేకసార్లు అధికారులకు వినతి పత్రాలు అందజేశామన్నారు. అలాగే దీనితోపాటు కలెక్టర్ ఆఫీస్ ముందు పీజీ హాస్టల్లో ప్రారంభించాలని చాలాసార్లు ముట్టడించడం జరిగిందన్నారు. ఆ పోరాట ఫలితంగానే ఈ రోజు పీజీ చేసేటువంటి విద్యార్థులకు హాస్టల్‌ను ప్రారంభించారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు ఆముదల రంజిత్, జిల్లా సహాయ కార్యదర్శులు కర్రోల్ల నవీన్ చెప్యాల సంతోష్ నాయకులు అంజి, రాకేష్, విజయ్, తదితరులు పాల్గొన్నారు.

విజయ పాల డెయిరీ ఆధ్వర్యంలో నగదు ప్రోత్సాహం అందజేత



నవతెలంగాణ-మద్దూరు

మండలంలోని మర్మముల గ్రామానికి చెందిన రజ మల్లారెడ్డి కూతురు విజయ వివాహానికి విజయ పాల డైరీ ఆధ్వర్యంలో రూ.5 వేల నగదు ప్రోత్సాహం చెక్కును విజయ పాల డైరీ చైర్మన్ డాకూరి తిరుపతిరెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విజయపాల డైరీలో పాలు పోస్తున్న ప్రతి రైతు కుటుంబాలలో వివాహాలు జరిగితే పాల డైరీ ఆధ్వర్యంలో రూ.5 వేల నగదు ప్రోత్సాహం అందిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు

వివాహితకు రూ. 5 వేలు

- సర్పంచ్ శ్రీనివాస్



నవతెలంగాణ-మిరుదొడ్డి

మోతే గ్రామపంచాయతీ పరిధిలో విజయ డైరీ సొసైటీ ఆధ్వర్యంలో పాల కేంద్రంలో సభ్యత్వం ఉన్న మొటి కనకయ్య కూతురు వివాహానికి గ్రామ సర్పంచ్ కాలేరు శ్రీనివాస్ చేతుల మీదుగా రూ. 5 వేల చెక్కును అందించారు. ఈ సందర్భంగా సర్పంచ్ శ్రీనివాస్ మాట్లాడుతూ విజయ డైరీ ఆధ్వర్యంలో వివాహితకు ఆర్థిక సాయం అందించడం సంతోషకరమన్నారు. ఈ కార్యక్రమంలో గొస్కుల దుర్గేష్, రాజేశ్వర్, జెన్నరెడ్డి, సంజీవరెడ్డి. రమేష్ యాదయ్య, ఎల్లం పాల్గొన్నారు.

కేవీపీఎస్ డైరీ, క్యాలెండర్‌ను ఆవిష్కరించిన ఎస్సై కృష్ణమూర్తి



నవతెలంగాణ-జగదేవపూర్

జగదేపూర్ మండల కేంద్రంలో స్థానిక పోలీస్ స్టేషన్లో ఎస్ఐ కృష్ణమూర్తి కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు బక్కెల్లి బాలకిషన్‌తో కలిసి కేవీపీఎస్ క్యాలెండర్, డైరీని ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కులవ్యక్షతను రూపుమాపే దిశగా కేవీపీఎస్ పనిచేస్తుందన్నారు. మనుషులంతా ఒకటేనని తారతమ్యాలు లేకుండా వివక్షత చూపకుండా అందరితో కలిసిమెలిసి సామాజిక అసమానతలు లేకుండా జీవించాలని కోరారు. మనిషిని ముందు మనిషిగా గుర్తించాలని తెలిపారు. ప్రజాస్వామ్య దేశంలో పౌరులందరు సమానమనే భావన అందరిలో ఉండాలన్నారు. సమసమాజ స్థాపనలో అందరూ భాగస్వాములు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు పుసా మల్లేష్, సుక్కం సామి తదితరులు పాల్గొన్నారు.

బీసీల అభ్యున్నతికి రూ.రెండు లక్షల కోట్లు బడ్జెట్ ప్రవేశపెట్టాలి



నవతెలంగాణ-ప్రజ్ఞాపూర్

బీసీల అభ్యున్నతికి రాష్ట్ర ప్రభుత్వం రెండు లక్షల కోట్లతో బడ్జెట్ ప్రవేశపెట్టాలని రాజ్యసభ సభ్యులు బీసీ సంక్షేమ సంఘం నేత ఆర్.కృష్ణయ్య పేర్కొన్నారని గజ్వేల్ మండలం బీసీ సంఘం అధ్యక్షులు వల్లపు నర్సింలు అన్నారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ చట్టసభలో బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలని, కేంద్రంలో బీసీ మంత్రిత్వ శాఖ ప్రవేశపెట్టాలని రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య డిమాండ్ చేశారని గుర్తు చేశారు. బీసీలను కేవలం ఓటు బ్యాంకు కోసమే వాడుకుంటున్నారని, రాజ్యాధికారం అగ్రవర్ణాల చేతుల్లోనే ఓడిపోయిందా? అని ఆవేదన వ్యక్తం చేశారు. అగ్రవర్ణాల నాయకులు బీసీలను కులాలుగా విడగొట్టి విభజించి పాలిస్తున్నారన్నారు. ఎస్సీ,ఎస్టీ, బీసీలు,ఒకే తాటిపై ఉంటే రాజ్యాధికారం దిశగా పోరాడాలని కోరారు. ఐక్యమాత్యంతో మాత్రమే రాజ్యాధికారణ సాధ్యమవుతుందన్నారు. భవిష్యత్తు మారాలంటే బీసీలంతా రాజకీయాలకు అతీతంగా ఐక్యంగా పోరాడాలని పేర్కొన్నారు.


శ్రీ చైతన్యలో ఫ్యామిలీ గ్లోరీ ప్రోగ్రాం



నవతెలంగాణ-సిద్దిపేట

పట్టణంలోని శ్రీ చైతన్య శాఖ-3 లో స్మార్ట్ లివింగ్ ప్రోగ్రాంలో భాగంగా ఫ్యామిలీ గ్లోరీ అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యార్థులు తమ తల్లిదండ్రులకు పాదపూజ నిర్వహించి, కానుకలను ఇచ్చారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులకు తల్లిదండ్రుల పట్ల, నానమ్మ తాతయ్యల మధ్య ఉండే ప్రేమను వారి మధ్యలో ఉండే సంబంధాన్ని, వారిని గౌరవించడం, వారి పట్ల మర్యాదగా నడుచుకోవడం అనే విషయాలపైనే అవగాహన కలుగుతుందని పాఠశాల ప్రిన్సిపల్ జ్యోతి రెడ్డి, అకాడమిక్ డిన్ రాజేంద్రప్రసాదులు తెలిపారు. శ్రీ చైతన్య విద్యాసంస్థల డైరెక్టర్లు శ్రీధర్, శ్రీవిద్య, డీజీఎం లక్ష్మణరావు, ఆర్ఐ రాజు, కోఆర్డినేటర్ నాయుడులు ఈ కార్యక్రమాన్ని నిర్వహించినందుకు అభినందనలు తెలియజేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో సివిల్స్ ఇంచార్జ్ హనుమాన్, ప్రైమరీ ఇంచార్జ్ మహాలక్ష్మి , ప్రీ ప్రైమరీ ఇంచార్జ్ సరిత, ఏవో రాము, పీఈటిలు, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

సబ్బండవర్గాల అభివృద్ధే లక్ష్యంగా బీఆర్ఎస్ ప్రభుత్వం కృషి



నవతెలంగాణ-మర్కుక్

సబ్బండ వర్గాల అభివృద్ధే లక్ష్యంగా బీఆర్ఎస్ ప్రభుత్వం సీఎం కేసీఆర్ నేతృత్వంలో పనిచేస్తుందని ఎమ్మెల్సీ వంటేరు యాదవరెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రమైన మర్కుక్‌లో పెద్దమ్మ కల్యాణ మహొత్సవాన్ని హజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అయిన తర్వాత గ్రామీణ ప్రాంతాలలో అధ్యాత్మికతకు, దేవాలయాల అభివృద్ధికి ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు మొర్సు హన్మంతరెడ్డి, కర్ణాకర్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు సాయిరెడ్డి రాంరెడ్డి, శంకర్ రెడ్డి, కిషోర్ రెడ్డి, రాజు, ముదిరాజ్ సంఘం నాయకులు దండు సత్తయ్య, పుట్ట అంజనేయులు, లింగ సత్యనారాయణ, తీగుళ్ల స్వామి, లింగ బాస్కర్, మహేష్, భరత్, సాయి, రమేష్, నవీన్, అబు, సంజీవులు, తదితరులున్నారు.

కవితపై బండి సంజయ్ అనుచిత వ్యాఖ్యలు మానుకోవాలి

నవతెలంగాణ-సిద్దిపేట

దేశం కోసం ధర్మం కోసం అని మాట్లాడే బీజేపీ అధ్యక్షుడు బండి సంజయ్ నిజస్వరూపం ఏమిటో మహిళా ఎమ్మెల్సీ కవితపై చేసిన వ్యాఖ్యలతో తేటతెల్లమైందని సిద్దిపేట మాజీ మున్సిపల్ చైర్మన్ రాజనర్సు అన్నారు. మహిళలను కించపరిచే విధంగా మాట్లాడితే సహించేది లేదని హెచ్చరించారు. చట్టాన్ని గౌరవించి ఈడీ ముందు విచారణకు హాజరైన కవితపై అనుచిత వ్యాఖ్యలు చేయడం బండి సంజయ్, బీజేపీ నాయకులు మానుకోవాలన్నారు. ఎమ్మెల్సీ కవిత ఆత్మాభిమానాన్ని దెబ్బతీసే విధంగా మాట్లాడిన బండి సంజయ్‌పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ సిద్దిపేటలో బీఆర్ఎస్ శ్రేణులు నిరసన కార్యక్రమం చేపట్టారు. హౌసింగ్ బోర్డ్ కమాన్ వద్ద బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ దిష్టిబొమ్మను దహనం చేశారు. అనంతరం బీఆర్ఎస్ నాయకులు మచ్చ వేణుగోపాల్ రెడ్డి, పాల సాయిరామ్‌లతో కలిసి ఆయన మాట్లాడుతూ ఒక మహిళ ఎమ్మెల్సీ అని చూడకుండా ఇష్టరీతిగా మాట్లాడిన బండి సంజయ్, నీకు అక్క చెల్లెలు లేరా అని ప్రశ్నించారు. తెలంగాణ ఉద్యమం ఎగసిపడుతున్న సమయంలో తెలంగాణ జాగృతి స్థాపించి మహిళలందరినీ ఏకం చేసి, తెలంగాణ సాధనలో కీలక పాత్ర పోషించిన కవితపై మాట్లాడడం సరికాదన్నారు. మరొక్కసారి మహిళలను కించపరిచే విధంగా మాట్లాడితే రాష్ట్రవ్యాప్తంగా మహిళలు బండి సంజయ్‌ని తరిమి తరిమి కొడతారని హెచ్చరించారు. అనంతరం సిద్దిపేట వన్ టౌన్‌లో బండి సంజయ్‌పై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని కోరుతూ ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ

సామిత్రీబాయితోనే మహిళల్లో సామాజిక విప్లవం

నవతెలంగాణ-మర్కుక్

అక్షరం అనే ఆయుధంతో సామాజిక ఆర్థిక రాజకీయ విప్లవానికి పునాది వేసిన తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రీబాయి పూలేనేనని మహానీయుల ఉత్సవాల కమిటి కన్వీనర్ జాలని యాదగిరి, బీఎస్పీ జిల్లా ఉపాధ్యక్షులు ప్రకాశ్ అన్నారు. శుక్రవారం రాత్రి మండల పరిధిలోని చేబర్తిలో మహనీయుల ఉత్సవాల కమిటీ చైర్మన్ జాలని యాదగిరి అద్వర్యంలో సావిత్రి బాయి పూలే వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసి ఆయన పూలే దంపతుల విగ్రహాలకు పూల మాలవేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలు సావిత్రిబాయి పూలే స్ఫూర్తితో అన్ని రంగాల్లో సగ భాగాన్ని పురుషులతో సమానంగా రాణించాలన్నారు. మహాత్మ జ్యోతిరావు పూలే, సావిత్రిబాయి పూలే కలిసి సమాజ విముక్తి కోసం ఎంతో కృషి చేశారన్నారు. చిన్ని కృష్ణ, బీఎస్పీ నాయకులు కర్ణాకర్, నరేష్, కర్ణాకర్, తదితరులున్నారు.

కొమురవెల్లి మల్లన్న ఆలయ కమిటీ సమావేశం

నవ తెలంగాణ-కొమురవెల్లి

కొమురవెల్లి మల్లన్న ఆలయంలో చైర్మన్ భిక్షపతి అధ్యక్షతన పాలక మండలి సమావేశం శనివారం జరిగింది. ఈ సమావేశంలో పలు తీర్మానాలను ఆమోదించారు, టి.టి.డి స్థలంలో షాపింగ్ కాంప్లేక్స్ ఏర్పాటు, పాత బుకింగ్ కార్యాలయం, లడ్డు ప్రసాదశాలను తొలగించి ప్లాట్ పామ్ ఏర్పాటు, గుట్టమీద సుతిమాను గుండు పై త్రిశూలం, ఢమరుకం ఏర్పాటు, నిర్మాణంలో ఉన్న 50 గదుల ధర్మశాలకు ఎలక్ట్రిక్ లైన్, ట్రాన్స్ పార్మర్ఎర్పాటు, 2 లక్షల లీటర్ల ఓవర్ హెడ్ ట్యాంకు నిర్మాణం, ఎల్లమ్మ దేవాలయం రోడ్డుకు ఆర్చి గేటు ఏర్పాటు రూ.50.116, రూ.1.00, రూ.116 అన్నదానానికి చెల్లించిన సభ్యులకు 5 మందికి భోజన సౌకర్యంతో పాటు ప్రత్యేక దర్శనం సౌకర్యం కల్పించనున్నట్లు తీర్మానం చేశారు. కార్యక్రమంలో ఆలయ ఈవో బాలాజీ. ఆలయ ప్రధానార్చకులు మహాదేవుని మల్లికార్జున్ ఆలయ ధర్మకర్తలు చెట్కూరి తిరుపతి, ఎర్రగొల్ల మల్లేశం కొంగరి గిరిధర్, గడ్డం మహేష్ యాదవ్ -సూటిపల్లి బుచ్చిరెడ్డి, సౌజన్యరెడ్డి, సిద్ధి రాములు, సిద్ధి లింగం, కనకరాజు, రఘు తదితరులు పాల్గొన్నారు.

బండి సంజయ్‌పై కేసు

నవతెలంగాణ-సిద్ధిపేట రూరల్

బండి సంజయ్ ఖబర్దార్, తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు ఎమ్మెల్సీ కవితపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే ఊరుకునేది లేదని రావురుకుల బీఆర్ఎస్ నాయకులు మండిపడ్డారు. శనివారం సిద్దిపేట రూరల్ పోలీస్ స్టేషన్ లో బండి సంజయ్‌పై కేసు నమోదు చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్ర అధ్యక్ష పదవిలో ఉండి తెలంగాణ మహిళల పట్ల అసభ్యకరమైన వ్యాఖ్యలు చేస్తే ఊరుకునేది లేదని మహిళలే నీకు బుద్ధి చెప్పే రోజులు ముందున్నారని హెచ్చరించారు. ఎమ్మెల్సీ కవితపై అనుచిత వ్యాఖ్యలు వేయడం సరికాదని బండి సంజయ్ బహిరంగంగా క్షమాపణ చెప్పాలని లేనియెడల రాష్ట్రంలో నువ్వు ఎక్కడికి వెళ్లినా అడుగడుగునా మహిళలు అడ్డుకొని నీకు తగిన గుణపాఠం చెప్తామని అన్నారు. సత్యానందం, రాజయ్య, నాగరాజు పాల్గొన్నారు.

14 నుంచి తేనెటీగల పెంపకంపై శిక్షణ

నవ తెలంగాణ-ములుగు


ములుగులోని అటవీ కళాశాల, పరిశోధన సంస్థలో వ్యవసాయ మంత్రిత్వ శాఖ జాతీయ తేనెటీగల పెంపకం, తేనె మిషన్ నేషనల్ బీ అండ్ హాని మిషన్ (ఎన్ బి ఎచ్ ఏం) పథకం కింద జాతీయ తేనెటీగ బోర్డు ద్వారా తెలంగాణ రాష్ట్రంలోని ములుగు, అటవీ కళాశాల పరిశోధన సంస్థకు 'మినీ మిషన్ కింద ఇంటిగ్రేటెడ్ తేనెటీగల పెంపకం అభివృద్ధి కేంద్రం స్థాపన అనే ప్రాజెక్టు ఆమోదించబడింది. ఈ శిక్షణ కార్యక్రమాలు ఈ నెల 14 నుంచి 20వ తేదీ వరకు, 23వ నుంచి 29వ తేదీ వరకు శిక్షణ కార్యక్రమాలు నిర్వహించనుందని కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ శైలజ తెలిపారు, ఏడు రోజుల శిక్షణలో పాల్గొనే వారందరికీ వసతులు ఏర్పాటు చేస్తామన్నారు. రైతులకు ప్రయాణ భత్యం చెల్లించబడుతుందని తెలిపారు. ఆసక్తి గల రైతులు డాక్టర్ వసీమ్, ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ మొబైల్ 7876531614లో సంప్రదించాలని తెలిపారు.

మృతుల కుటుంబాలకు అండగా ఉంటా

నవతెలంగాణ-చేర్యాల

మృతుల కుటుంబాలకు ఎల్లవేళలా అండగా ఉంటానని గొర్రెల సహకార సంఘం చైర్మన్ శ్రీహరి యాదవ్ భరోసా ఇచ్చారు. చేర్యాల మండలం ఆకునూరు గ్రామం లోని చెరువులో ఇటీవల గొర్రెలను కడుగుతుండగా చెరువులో మునిగి మృతి చెందిన తండ్రి కొడుకు బత్తుల కనుకయ్య, అరవింద్ కుటుంబ సభ్యులను శనివారం శ్రీహరి యాదవ్ పరామర్శించారు. అనంతరం రూ.10 వేల ఆర్థిక సాయాన్ని అందజేశారు. శ్రీహరి యాదవ్ వెంట గ్రామ సర్పంచ్ చీపురు రేఖ, సందబోయిన వెంకటేష్, దొండకాయల సంపత్, తాటికొండ శేఖర్ ఉన్నారు.

ఇళ్లి ఇంట్లో చోరీ



నవతెలంగాణ-మద్దూరు

దూల్మిట్ట మండలంలోని దుబ్బ తండ గ్రామపంచాయతీ పరిధిలోని చెలిమె తండాలో ఈనెల 11వ తేదీన రాత్రి గుర్తుతెలియని వ్యక్తులు పెళ్లి ఇంటితో పాటు మరో రెండు ఇండ్లలో రూ.5,70,000, ఒక తులం బంగారం చోరీ చేసినట్లు ఎస్సై తెలిపారు. చెలిమి తండా గ్రామానికి చెందిన భూక్య గోపాల్ కూతురు వివాహం చేయడంతో రిసెప్షన్ కోసం అబ్బాయి వాళ్ల ఇంటికి బంధువులతో కలిసి వెళ్లారని తెలిపారు. ఈ క్రమంలో పెళ్లి అయిన గోపాల్ ఇంట్లో రూ.మూడు లక్షల పదివేలు, అతని తమ్ముళ్లు భూక్య చందర్ ఇంట్లో రూ.ఒక లక్ష 99 వేలు, భూక్య రాజు ఇంట్లో రూ.40 వేలు, ఒక తులం బంగారం గుర్తుతెలియని తెలియని వ్యక్తులు చోరీ చేసినట్లు తెలిపారు. గోపాల్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఘటనా స్థలానికి చేరుకొని పరిశీలించినట్లు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

ప్రభుత్వ భూముల ఆక్రమణ

- ప్రజలు, ప్రతిపక్షాలు ఆరోపిస్తే
  ఆపడం.. లేకపోతే మలుపుకోవడం





నవ తెలంగాణ - సిద్ధిపేట

ప్రజలు, ప్రతిపక్ష నాయకులు ప్రభుత్వ భూములు ఆక్రమణకు గురవుతున్నాయని ఆరోపించిన అప్పుడు మాత్రమే, ప్రభుత్వ అధికారులు వాటిపై దృష్టి సారించి కాపాడడానికి ప్రయత్నిస్తున్నారు. లేకుంటే వాటిని ప్రజలు, నాయకులు తమ వైపు మలుపుకోని హద్దులు పెట్టుకుంటున్నారు. ప్రభుత్వ భూములను కాపాడవలసిన అధికారులు చూసి చూడనట్లుగా వ్యవహరిస్తున్నారని ప్రజలు, ప్రతిపక్ష నాయకులు ఆరోపిస్తున్నారు.

ఎందుకు నిర్మించినట్టు

హౌసింగ్ బోర్డు నుండి కోమటి చెరువు వైపు వెళ్లే రహదారి కి పెద్ద నాలా ఉంది. వాహనదారులకు, ప్రజలకు ఇబ్బంది కలగవద్దని ప్రభుత్వం, అధికారులు ఆ నాలాల వద్ద నీరు వెళ్లడం కోసం పైపులను వేసి, చిన్న బ్రిడ్జిల్లాగా గత కొన్ని సంవత్సరాల క్రితమే నిర్మించారు. అంతేకాకుండా అక్కడ మున్సిపల్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన డంపు యార్డులో కూడా మురికి నీరు వెళ్లడం కోసం కాల్వ పై పెద్ద కల్వర్టు లాగా ఏర్పాటు చేశారు. కానీ ప్రస్తుతం అక్కడ మురికి నీరు కానీ వర్షపు నీరు కానీ పోవడానికి కాల్వాలే లేకుండా వాటి చుట్టూ ఉన్న ప్రాంతాలన్నీ ఆక్రమణకు గురయ్యాయి. కల్వర్టులు ఎందుకు నిర్మాణం చేశారని ప్రజలు ప్రభుత్వ అధికారులను ప్రశ్నిస్తున్నారు.

ప్రభుత్వ భూములను కాపాడండి

పట్టణంలోని ప్రభుత్వ భూములను కాపాడాలని గతంలో హనుమాన్ నగర్ కు చెందిన ఓ టిఆర్ఎస్ నాయకుడు రెవెన్యూ అధికారులతో ఇది ప్రభుత్వ స్థలమని బోర్డును ఏర్పాటు చేయించారు. చాలా సంవత్సరాల తర్వాత ఈ మధ్యనే అక్కడ ఉన్న బోర్డును తొలగించి కొంతమంది ప్రభుత్వ స్థలాన్ని చదును చేస్తుంటే అదే నాయకుడు మళ్ళీ వెళ్లి అధికారుల దగ్గరికి ప్రభుత్వ స్థలం ఆక్రమణ గురవుతుంది పట్టించుకోవాలని స్వయంగా వినతిపత్రం ఇచ్చిన అధికారులు అక్కడ తిరిగి బోర్డును ఏర్పాటు చేయక ఆసత్వం వహిస్తున్నారని నాయకులే ఆరోపిస్తున్నారు. ఎర్ర చెరువు వద్ద అక్రమంగా వెంచర్ వేస్తున్నారని, ప్రభుత్వ పాఠశాల స్థలాన్ని ఇతరులు ఆక్రమిస్తున్నారని ప్రతిపక్ష నాయకులు ప్రభుత్వ అధికారుల దృష్టికి తీసుకు వెళ్లడంతో అధికారులు స్పందించి పరిశీలించారు. వెంచర్ హద్దు రాళ్లను తొలగించారు, ప్రభుత్వ పాఠశాల స్థల ఆక్రమణ గురి కాకుండా అక్కడి వారితో మాట్లాడి హద్దులు పెట్టడానికి చర్యలు తీసుకున్నారు. ప్రభుత్వ భూమిని కాపాడాలని ప్రజలు కోరుతున్నారు.

సాగు భూములు గుంజుకుంటె బతికేదెట్లా?



ప్రజాసంఘాల బృందానికి గోడు వినిపించిన రైతులు

నవ తెలంగాణ- గజ్వేల్

తమకు బతుకుదెరువైన భూములను రిజనల్ రింగ్ రోడ్‌కు గుంజుకుంటె బతికెదెలా అని పలు గ్రామాల రైతులు ప్రశ్నించారు. మానవ హక్కుల వేదిక, తెలంగాణ విద్యావంతుల వేదిక దళితబహుజన ఫ్రంట్ సంస్థల బృందం శనివారం గజ్వేల్ నియోజకవర్గంలోని గజ్వేల్ మండలం లింగరాజ్ పల్లి, ముట్రాజ్‌పల్లి, అర్అండ్ కాలనీ, కొమటిబండ, వర్గల్ మండలం జబ్బాపూర్, నెంటూర్ గ్రామాలలో పర్యటించి భూములను పరీశిలించారు. రైతుల వివరాలు సేకరించారు. లింగరాజ్‌పల్లి గ్రామానికి చెందిన రైతులు బిక్షపతి, భూమి పోతుందనే వ్యథతో నెంటూర్‌కు చెందిన మోహన్ రెడ్డి అత్మహత్యకు ప్రయత్నించి కన్నీరుమున్నీరయ్యారు. రిజనల్ రింగ్ రోడ్ ఎవరికి లాభం జరుగుతదేమో... మా బతుకులను మాత్రం నాశనం చేస్తుందన్నారు. ఎకరాకు రూ.కోటికిపైగా ధర పలుకుతున్న మా భూములకు నామమాత్రంగా పరిహారం చెల్లించి అన్యాయం చేయడం తగదన్నారు. ఇప్పటికె డబుల్ బెడ్ రూములకు మాభూములు తీసుకున్నారని తెలిపారు. మరోసారి భూమి తీసుకుంటే కూలీలుగా మారకతప్పదన్నారు. కొండపొచమ్మ సాగర్ కాలువలో ఇప్పటికే మా భూములు తీసుకున్నారన్నారు. మళ్లీ ఆర్ఆర్ఆర్ కోసం తీసుకుంటే ఎట్లా అని జబ్బాపూర్ గ్రామస్తులు ప్రశ్నించారు. తమకు కేటాయించి లేవుట్ అభివృద్ధి చెసిన 134 ప్లాట్లను రీజనల్ రింగ్ రోడ్‌కు తీసుకుంటూ మమ్ములను మరోసారి నిర్వాసితులుగా మార్చడం అన్యాయమని మల్లన్నసాగర్ నిర్వాసితుల నాయకుడు వెములఘట్ శ్రీనివాస్ రెడ్డి అన్నారు. భూమికి భూమి ఇవ్వాలని నెంటూర్ కు చెందిన మహిళ రైతు లక్ష్మి డిమాండ్ చేశారు. సందర్భంగా తెలంగాణ విద్యావంతులు వేదిక రాష్ట్ర అధ్యక్షుడు అంబటి నాగన్నదళిత బహుజన ఫ్రంట్ జాతీయ కార్యదర్శి పి.శంకర్ మాట్లాడుతూ వ్యవసాయేతర భూముల నుంచి రీజనల్ రింగ్ రోడ్‌ను మళ్లించాలని డిమాండ్ చేశారు. వ్యవసాయమే బతుకుదెరువుగా జీవిస్తున్న రైతుల నుంచి భూములను బలవంతంగా స్వాధీనం చేసుకోవడాన్ని మానుకోవాలన్నారు. 2013 భూ సేకరణ చట్టాన్ని అమలు చేయాలన్నారు. గత సంవత్సరం నవంబర్ 23వ తారీకున తెలంగాణ రాష్ట్ర పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ప్రజాభిప్రాయ సేకరణకు నోటీస్ ఇచ్చినప్పటికీ, ఆ విషయం ఏ గ్రామ ప్రజలకు తెలియక పోవడం గమనించదగ్గ విషయమన్నారు. నెంటూర్ గ్రామంలో మోహన్‌రెడ్డి అనే రైతు భూమి పొతుందనే భయంతో ఆత్మహత్య కు ప్రయత్నించినప్పటికీ రైతులకు ప్రభుత్వం మనోధైర్యం కల్పించకపోవడం సిగ్గు చేటన్నారు. భూ సేకరణ చట్టం 2013 ఖచ్చితంగా అమలు చేయాలన్నారు. రెండు పంటలు పండే భూములని సెకరించవద్దని డిమాండ్ చేశారు. ఆయా గ్రామ ప్రజలకు భూ సేకరణ చట్టంపై అవగాహన సదస్సులు నిర్వహించి, ప్రజాభిప్రాయ సేకరణ జరపాలన్నారు. కార్యక్రమంలో తెలంగాణ విద్యావంతుల నాయకులు హరికృష్ణ, మానవ హక్కుల వేదిక నాయకులు రోహిత్ సంజీవ్, డీబీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఎగొండ స్వామి, జిల్లా ప్రధాన కార్యదర్శి బ్యాగరి వేణు పాల్గొన్నారు.

కనులపండువగా మహంకాళి జాతర

నవతెలంగాణ-దుబ్బాక రూరల్

సిద్దిపేట జిల్లా దుబ్బాక మండలం రాఘోతంపల్లి గ్రామంలో శనివారం మహంకాళి విగ్రహ ప్రతిష్ట మహెూత్సవం, జాతర ఉత్సవాలు కనులపండువగా జరిగాయి. గ్రామస్తులు ,రెడ్డి సంఘం ఆధ్వర్యంలో మహంకాళి ఆలయ విగ్రహ ప్రతిష్ట ,ఉత్సవాలు నిర్వహించారు. నల్లపోచమ్మ, మహంకాలమ్మలకు బోనాలు తీసి విశేష పూజలు,హెూమాలు చేశారు. ఈ వేడుకను చూసేందుకు భక్తులు పెద్ద ఎత్తున ఇతర ప్రాంతాల నుంచి వచ్చి ప్రత్యేక పూజలు చేసి అమ్మవారిని దర్శించుకున్నారు.అనంతరం ఆలయాల ప్రాంగణంలో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయగా భక్తులు భోజనాలు చేశారు.

ప్రజలకు సేవ చేస్తా-రజనీకాంత్ రెడ్డి

మహంకాళి విగ్రహ ప్రతిష్ట మహెూత్సవంలో రాజక్కపేట కు చెందిన కోమటిరెడ్డి రజనీకాంత్ రెడ్డి హాజరై ప్రత్యేక పూజలు చేసి అమ్మవారిని దర్శించుకున్నారు. అన్న ప్రసాదానికి తనవంతుగా విరాళాన్ని అందించి దాతృత్వం చాటుకున్నారు. అన్నదాన కార్యక్రమానికి సహకరించిన కోమటిరెడ్డి రజనీకాంత్ రెడ్డి రెడ్డి సంఘం తరపున వారికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. సర్పంచ్ రెడ్డి దేవి రెడ్డి, రెడ్డి సంఘం సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

అభివృద్ధి చూసి ఓర్వలేక బీజేపీ కుట్రలు: ఎఫ్డీసీ చైర్మన్

నవ తెలంగాణ- గజ్వేల్ : తెలంగాణ అభివృద్ధి చూసి ఓర్వలేకనే బీజేపీ అగ్రనేతలు రాజకీయ కుట్రలు చేస్తున్నారని ఎఫ్డీసీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి అన్నారు. శనివారం ఢిల్లీలో జరిగిన బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో జరిగిన నిరసన కార్యక్రమంలో పాల్గొని అనంతరం గజ్వేల్ విలేకరులతో ఫోన్లో మాట్లాడారు. ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణ రాష్ట్ర ప్రజలకు అందిస్తున్న అనేక రకాల సంక్షేమ అభివృద్ధి ఫలాలను చూసి ఓర్వలేక, బీఆర్ఎస్ పార్టీ స్థాపన యావత్ భారత దేశ ప్రజలు కేసీఆర్ వైపు చూస్తున్నారనే ఉద్దేశంతో ఎమ్మెల్యేలను, మంత్రులను, ఎమ్మెల్సీ కవితను ఈడి నోటీసులతో మోడీ ప్రభుత్వం భయపెడుతోందన్నారు. బీజేపీ తాటాకు చప్పుళ్లకు తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ భయపడరన్నారు. కేసీఆర్ అంటే కేంద్రంలోని నరేంద్ర మోడీ సర్కార్‌కు వణుకు పుడుతోందన్నారు. సీఎం కేసీఆర్ దేనినైనా ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉన్నారన్నారు.

గ్రామాల్లో కొనసాగుతున్న హాత్‌సే హాత్ జోడో యాత్ర

నవతెలంగాణ-దుబ్బాక రూరల్

దుబ్బాక మండలం హబ్సిపూర్, రామక్కపేట, గంబీర్పూర్ గ్రామాల్లో శనివారం కాంగ్రెస్ పార్టీ టీపీసీసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు పన్యాల శ్రవణ్ కుమార్ రెడ్డి పర్యటించారు. అనంతరం హత్ సే హత్ జోడో యాత్ర లో భాగంగా పన్యాల శ్రవణ్ కుమార్ రెడ్డి ఆయా గ్రామ ప్రజలతో ముచ్చటించి సమస్యలను ఆరాతీశారు.ఈ సందర్భంగా పన్యాల శ్రావణ్ కుమార్ రెడ్డి స్థానిక విలేకరులతో మాట్లాడుతూ సీఎం కేసీఆర్ 2014 లో ప్రజలకు మేనిఫెస్టో ప్రకారం ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో విఫలమయ్యారని ఆరోపించారు. వెంటనే మేనిపెస్టో ఆధారంగా హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ఇండ్లు లేని నిరుపేదలకు డబుల్ ఇండ్లు ఇవ్వాలని, రాష్ట్రంలో కొత్తగా ప్రవేశ పెట్టిన సొంత జాగలో ఇళ్ళు కట్టుకునే వారికి 3 లక్షలు కాకుండా అదనంగా నిధులు కేటాయించాలని కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కమలాకర్, అందె రాజిరెడ్డి, సంజీవరెడ్డి, పెంబర్తి బాలకిషన్, శేఖరం, మిద్దె భూపాల్ గౌడ్, బాబు,ముత్తాగౌడ్, అశోక్ గౌడ్ పాల్గొన్నారు.

మూఢనమ్మకాలపై పోలీస్ బృందం కళాజాత

నవతెలంగాణ-వట్‌పల్లి

మూఢనమ్మకాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండా లని.. నేటి సమాజంలో మూఢనమ్మకాలతో ప్రజలు ఉక్కిరిబి క్కిరి అవుతున్నారని ఎస్సై అంబర్యా తెలిపారు. మండల ంలోని దేవుని గ్రామంలో జిల్లా ఎస్పీ ఆదేశానుసారం వట్పల్లి పోలీస్ హౌస్ ఆఫీసర్ అంబర్యా ఆధ్వర్యంలో శనివారం పోలీసు కళాబృందం ఆటపాటలతో అవగాహనా సదస్సును నిర్వహించారు. శాంతి భద్రతలో, చట్టాలు అమలు పరచ డంలో పోలీసుల పాత్ర ఎలా ఉంటుందో వివరించారు. బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థాలు, సమస్యల గురించి తెలిపారు. హద్నూర్ ఎస్సై, కళా బృందం సభ్యులు ఇమ్మానుయేల్ మనోహర్, సుధాకర్. రవి, సలావుద్దీన్, మండల ఎంపీటీసీల పురం అధ్యక్షుడు నర్సింలు, గ్రామ సర్పంచ్, వసతి గృహ వార్డెన్ తదితరులు పాల్గొన్నారు.

నూతన వధువరులను ఆశీర్వదించిన చెరుకు శ్రీనివాస్ రెడ్డి



నవతెలంగాణ-తొగుట

వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఆశీర్వదించారు. శనివారం మండల పరిధిలోని లింగాపూర్ గ్రామానికి చెందిన తొంట దుర్గయ్య కుమారుని వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఆయన వెంట జిల్లా నాయకులు గాంధారి నరేందర్ రెడ్డి, టిపిసిసి ఫిషర్ మెన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్య దర్శి రేపాక తిరుపతి ముదిరాజ్, ఆకారం కిషన్, డేవిడ్ రాజు, పరశు రాములు తదితరులు ఉన్నారు.

అక్షర పాఠశాలలో మహిళ దినోత్సవం



నవతెలంగాణ-జగదేవపూర్

జగదేవపూర్ మండల కేంద్రంలో గల అక్షర పాఠశా లలో మహిళ దినోత్సవం ను పురస్కరించు చుకుని శనివారం నాడు పాఠశాల యాజమాన్యం ఆధ్వర్యంలో మహిళ ఉపాధ్యాయులకు మహిళ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ రామస్వామి మాట్లాడుతూ మహిళలు అన్నింటా రాణించాలన్నారు. తరగతి గదిలో వెనుకబడిన విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. మహిళలకు అనుకుంటే అన్ని సాధించగలరన్నారు. విద్యార్థుల పట్ల ప్రేమ ఆప్యాయత కలిగి ఉండి మంచి విద్యాబుద్ధులు నేర్పాలని సూచించారు. అనంతరం వారికి చిరు కానుక ఇచ్చి సత్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సంతోషి జ్యోతి, వైస్ ప్రిన్సిపాల్ సుదర్శన్ ఉపాధ్యాయులు రేణుక సిబ్బంది తదితరులు ఉన్నారు.

కౌన్సిల్ సభ్యుల ఆధ్వర్యంలో బండి సంజయ్ దిష్టిబొమ్మ దగ్ధం



నవతెలంగాణ- గజ్వేల్

గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ కౌన్సిల్ సభ్యుల ఆధ్వర్యంలో గజ్వేల్ లో బిజెపి అధ్యక్షులు బండి సంజయ్ దిష్టిబొమ్మ ను దగ్ధం చేశారు. ఎమ్మెల్సీ కవితపై సంజీవ్ చేసిన వాక్యాలు సరికాదన్నారు. ఈ సందర్భంగా మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ దుంబాల అరుణ భూపాల్ రెడ్డి మాట్లాడుతూ బిజెపి నాయకులు మహిళలపై కించపరిచేలా మాట్లాడడం సిగ్గుచేటు అన్నారు. మహిళలంటే బిజెపికి చిన్నచూపు చూస్తున్నారని ఆమె మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో కౌన్సిల్ సభ్యులు రజిత, చందన, విద్యా రాణి, శిరీష, శ్యామల, లక్ష్మి కిషన్ రెడ్డి, సహినా, వరలక్ష్మి, రహీం, అల్వాల బాలేష్, అత్తిలి శ్రీనివాస్, నాయకులు రవీందర్, రాజు, మల్లేశం, సమీర్, కనకయ్య, శ్రీధర్, తదితరులు ఉన్నారు.

పుస్తె మట్టెల పంపిణీ



నవ తెలంగాణ-సిద్దిపేట

నిరుపేద కుటుంబానికి చెందిన శ్రీజ వివాహం సందర్భంగా పుస్తె మట్టెలు, చీరను దాత సహకారంతో అందించడం జరిగిందని వాసవి క్లబ్స్ అధ్యక్షులు చింత రాజేంద్రప్రసాద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ ప్రతినిధులు తొడుపునూరి కృష్ణవేణి, ఆరవపల్లి హరికిరణ్, కార్యదర్శి చకిలం రవి, పిఆర్ఓ అయిత శంకర్, జూలూరి శ్రీనివాస్, జూలూరి సుజాత, నరేందర్ పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందించిన ఎంపీపీ, జెడ్పీటీసీ



నవతెలంగాణ-మద్దూరు

దూళ్మిట్ట మండలంలోని జాలపల్లి గ్రామానికి చెందిన గ్రామపంచాయతీ వాటర్ మ్యాన్ చొప్పరి పరమేష్ వివాహానికి మద్దూరు ఎంపీపీ బద్దిపడగ కృష్ణారెడ్డి జెడ్పీటీసీ గిరి కొండల్ రెడ్డిలు వేరువేరుగా పదివేల రూపాయల ఆర్థిక సాయం అతనికి అందజేశారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ చొప్పరి వరలక్ష్మి సాగర్ యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు చెట్కూరి కమలాకర్ యాదవ్ సాగర్ సత్తయ్య తదితరులు ఉన్నారు.

అలరించిన శతావధానం

నవతెలంగాణ-సిద్దిపేట

సిద్దిపేటలోని శ్రీలలితా చంద్రమౌళీశ్వరస్వామి దేవాదాయ వార్షికోత్సవం సందర్భంగా శనివారం జరుగుతున్న డాక్టర్ పట్వర్ధన్ శతావధానం ఎంతగానో అలరించింది. నిషిద్ధాక్షరి, సమస్య, వర్ణన, దత్తపది, ఆశువు, అప్రస్తుత తదితర అంశాలతో పృచ్ఛకులు అడిగే వాటికి అవధాని పట్వర్ధన్ చక్కగా పద్యాల రూపంలో పూర్తించారు. ముఖ్య అతిథిగా హాజరైన దోర్బల ప్రభాకరశర్మ మాట్లాడుతూ తెలుగు సాహిత్యంలో అవధానాలకు ప్రముఖ స్థానం ఉందని, సిద్దిపేటలో అవధానాలకు కొదువలేదన్నారు. అవధానం చేయడం అంత సులభం కాదని, చంధోబద్ధమైన పద్యరూపంలో తిరిగి ధారణవటిమతో అవధానం ముగించడం విశేషమన్నారు. అవధానంలో ఎంతగానో ఖ్యాతి గడించిన అష్టకాల నరసింహారామశర్మ మరణం తీరని లోటని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపకులు పందిరి రాధాకృష్ణ, సింగీతం నరసింహారావు, సరస్వతి రామశర్మ, ఉంద్రాళ్ల రాజేశం, మరుమాముల దత్తాత్రేయశర్మ, బండకాడి అంజయ్య గౌడ్, కంది శంకరయ్య, ఐతా చంద్రయ్య



మాడుగుల మురళీధరశర్మ, చేపూరి శ్రీరామ్, అమరవాది రాజశేఖరశర్మ, బస్వ రాజ్ కుమార్, లింగేశ్వరశర్మ, శీల మహేందర్, డాక్టర్ మహేందర్ రెడ్డి, ముద్దు రాజయ్య, జనమంచి ఫణీంద్ర, యాడవరం చంద్రకాంత్, పిన్నంటి మహేంద్రారెడ్డి, యండి ఉస్మాన్, కాల్వ రాజయ్య, తిరుపతి, వేలేటి శైలజ, సింగీతం సంధ్యారాణి, మచ్చ అనురాధ, ఎడ్ల లక్ష్మీ, సుమ, దుడుగు నాగలత తదితరులు పాల్గొన్నారు.

ఎంపీ బండి సంజయ్‌పై చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ ఎమ్మెల్సీ కవితపై చేసిన వ్యాఖ్యలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ నాయకులు శనివారం హుస్నాబాద్ పట్టణంలో బండి సంజయ్ దిష్టిబొమ్మను దహనం చేసి, రాస్తారోకో చేశారు. బండి సంజయ్ డౌన్ డౌన్ అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. కేంద్ర ప్రభుత్వం ఈడీల పేరిట బీఆర్ఎస్ నాయకులను భయభ్రాంతులకు గురి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆకుల రజిత వెంకన్న, మార్కెట్ చైర్మన్ ఎడబోయిన రజని తిరుపతిరెడ్డి, ఎంపీపీ లకావత్ మానస సుభాష్, జెడ్పిటిసి భూక్య మంగ శ్రీనివాస్, అక్కన్నపేట ఎంపీపీ మాలోతి లక్ష్మి బిల్లు నాయక్, హుస్నాబాద్ మండల అధ్యక్షుడు వెంకటరామిరెడ్డి, అక్కన్నపేట మండల అధ్యక్షుడు పెసరు సాంబరాజు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ-జగదేవపూర్

తెలంగాణ ఉద్యమ నాయకురాలు, ఎమ్మెల్సీ కవితపై చేసిన వ్యాఖ్యలు వెనుకకు తీసుకోవాలని ఎంపీటీసీ కవిత శనివారం డిమాండ్ చేశారు. పార్టీ అధినేత, సీఎం కేసీఆర్ రాష్ట్రంలో చేస్తున్న అభివృద్ధి



చూడలేక, కేసీఆర్ నైతికంగా, రాజకీయంగా ఎదుర్కోలేక ఈడీ పేరుతో బీఆర్ఎస్ పార్టీ మంత్రులు, ఎమ్మెల్యేల పైన, ఎమ్మెల్సీ కవిత పైన దాడులు చేయడం సరికాదన్నారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ మహిళల పట్ల మర్యాదగా వ్యవహరించడం ముందు నేర్చుకోవాలన్నారు. తక్షణమే ఎమ్మెల్సీ కవితకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

మంత్రి పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

హుస్నాబాద్‌లో పలు అభివృద్ధి పనులను ప్రారంభించేందుకు ఈ నెల 20న పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ పర్యటన ఏర్పాట్లు శనివారం హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్ పరిశీలించారు. హుస్నాబాద్ లో నిర్మించిన డబుల్ బెడ్ రూంలు, ప్రభుత్వ డిగ్రీ కళాశాల రూ.2.25 కోట్లతో ప్రారంభోత్సవం చేయనున్నారు. ఎల్లమ్మ ట్యాంక్ అభివృద్ధి కోసం శంకుస్థాపన, పర్యాటక శాఖ ద్వారా సుందరీకరణ రూ.3.50 కోట్ల పనులు, దోబి ఘాట్ కోసం రూ. 2.00 కోట్లు, మునిసిపల్ షాపింగ్ కాంప్లెక్స్ రూ. 1.20 కోట్లు, ఏసిపి కార్యాలయం ఏర్పాటుకు రూ.2.50 కోట్ల శంకుస్థాపన చేయనున్నారు. రూ.1 కోటి రూపాయలతో ఇండోర్ స్టేడియం ప్రారంభోత్సవం, హుస్నాబాద్ నుంచి మహమ్మద్ పూర్ వరకు రూ. 2.50 కోట్లతో రోడ్డు నిర్మాణం పనులు శంకుస్థాపన, గోదాం గడ్డ లో బస్తీ దవాఖానా ప్రారంభోత్సవం చేస్తారని, అనంతరం ఆర్టీసీ డిపో గ్రౌండ్ లో ఏర్పాటు చేసిన పబ్లిక్ మీటింగ్ లో మంత్రి కేటీఆర్ పాల్గొంటారని ఎమ్మెల్యే సతీష్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ రాయిరెడ్డి రాజారెడ్డి రాజారెడ్డి, మున్సిపల్ చైర్మన్ ఆకుల



రజిత వెంకన్న, మార్కెట్ చైర్మన్ ఎడబోయిన రజిని తిరుపతిరెడ్డి, ఎంపీపీలు లకవత్ మానస సుభాష్, మాలోతు లక్ష్మీ బీలు నాయక్, జెడ్పిటిసి భూక్య మంగ, బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు అన్వర్, బి ఆర్ ఎస్ మండల వంగ వెంకట్రామిరెడ్డి, కౌన్సిలర్లు సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

నిరుపేద వదువుకు పుస్తె మెట్టెల పంపిణీ



నవ తెలంగాణ-రాయపోల్ : నిరుపేద వదువుకు పుస్తె మట్టెలు పంపిణీ చేసి బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఇప్ప దయాకర్ మానవత్వాన్ని చాటుకున్నారని దౌల్తాబాద్ ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షులు బండారు దేవేందర్ అన్నారు. శనివారం రాయపోల్ లింగారెడ్డి పల్లి, చిన్న మాసాన్ పల్లి గ్రామాలలో నిరుపేద వధువులకు పుస్తె మెట్టెలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్థిక, ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీశ్ రావు,మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి ఆదేశాల మేరకు సీనియర్ నాయకులు ఇప్ప దయాకర్ లింగారెడ్డి పల్లి గ్రామంలో సుజాత-స్వామి దంపతుల కూతురు శ్వేత వివాహానికి, అలాగే చిన్న మాసాన్ పల్లి గ్రామంలో మరో యువతీకి పుస్తె మెట్టెలు పంపిణీ చేసి తన మానవత్వం చాటుకున్నారు. నిరుపేద కుటుంబాలకు చేయూతనివ్వడంలో దయాకర్ ఎప్పుడు ముందుంటాడని, దౌల్తాబాద్, రాయపోల్ మండలాలలో సేవా కార్యక్రమాలు చేపట్టి సమాజ సేవ చేస్తున్నారని కొనియాడారు.ఈ కార్యక్రమంలో లింగారెడ్డి పల్లి ఉప సర్పంచ్ శ్రీనివాస్ గుప్త, రజిని కాంత్, వార్డు సభ్యులు రాజు,ఆనందరావు, కరుణాకర్ రెడ్డి, యాదగిరి, నర్సింలు,మల్లయ్య పాల్గొన్నారు.

పెద్దిరాజు పెద్దమ్మ తల్లి కల్యాణానికి హాజరైన శాసనమండలి డిప్యూటీ చైర్మన్



నవతెలంగాణ-చేర్యాల

చేర్యాల పట్టణ శివారు గడి తోటలో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో శనివారం ముదిరాజులు జరుపుకుంటున్న పోచమ్మ బోనాలు, పెద్దిరాజు పెద్దమ్మతల్లి ల కల్యాణోత్సవంలో శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్ పాల్గొని దర్శించుకున్నారు. అంతకుముందు ముదిరాజులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. అనంతరం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఉల్లంపల్లి కరుణాకర్, మున్సిపల్ చైర్ పర్సన్ అంకుగారి స్వరూప రాణి,వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పుర్మ వెంకట్ రెడ్డి, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు ఎం.నాగేశ్వరరావు, ముదిరాజ్ పెద్దలు యాట యాదగిరి చింతల రవి యాట నాగయ్య పుల్లన్న గారి బిక్షపతి చింతల పరశురాములు పుల్లన్న గారి రాజు, యాట బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.